


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


భగవద్గీత, నాట్యశాస్త్రాలకు

## యునెస్కో గుర్తింపు

- భారతీయులందరికీ గర్వకారణం: ప్రధాని మోదీ



2



బెట్టింగ్ యాప్‌లపై

# ఉక్కుపాదం

- ఈ వలలో పడి జీవితాలు నాశనం
- సమూలంగా నిర్మూలిస్తాం
- నిరంతర అవగాహన, కఠినచర్యలతో అడ్డుకట్ట
- దేశానికే ఆదర్శంగా ఉండేలా పటిష్టమైన విధానం తెస్తాం
- ఎక్స్‌లో యువకుడి పోస్ట్‌కు మంత్రి లోకేష్ స్పందన

2



ఈ-వ్యర్థాలను

## రీసైకిల్ చేద్దాం!

- రెడ్యూస్.. రీయూజ్.. రీసైకిల్
- స్వచ్ఛాంధ్ర థీమ్ ప్రకటించిన సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్య రథం): ఈ-వ్యర్థాలను సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రతి 3వ శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహణలో భాగంగా 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతినెలా 3వ శనివారం జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెలనెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్‌ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్తనుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్" అనేది ఈ- వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. కార్యక్రమాన్ని విజయవంతంచేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి వస్తారని ఆశిస్తున్నాను' అని పేర్కొన్నారు.

ప్రజల మధ్య విద్వేషాలు

## రెచ్చగొడుతున్న జగన్

- సొంత మీడియా ద్వారా అసత్య ప్రచారం
- మంత్రి నిమ్మల ధ్వజం

2





అనంతపురం అభివృద్ధిపై

## సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

- డైవర్షన్ రాజకీయాల కోసమే గోశాలపై వైసీపీ డ్రామాలు
- వైసీపీ నేతల అక్రమాలన్నీ వెలికితీస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు
- మడకశిరలో అతిపెద్ద సోలార్ పార్క్, డిఫెన్స్ పరిశ్రమ
- మీడియాతో మంత్రులు అనగాని, సవిత, గొట్టిపాటి, సత్యకుమార్

3



## స్వర్ణాంధ్ర సారథి చంద్రబాబు

అసెంబ్లీ ప్రసంగాల పుస్తకావిష్కరణ రేపు

5



క్రైస్తవులు చంద్రబాబు, లోకేష్‌కు రుణపడి ఉంటారు

- ఈస్టర్ సందర్భంగా గౌరవ వేతనం జమ చేశారు
- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి జోసఫ్ ఇమ్మాన్యుయేల్

6

గో భక్షణ చరిత్ర

## జగన్‌రెడ్డి కుటుంబానిదే

- బ్రిటీష్ కాలంలోనే గోమాంసం సరఫరా చేశారు
- వారికి తెలిసింది హిందూ మతంపై దాడి చేయడమే
- అబద్ధాలతో సవాల్ చేసి తోక ముడిచిన కరుణాకర్‌రెడ్డి

7



- వెంటనే యాదవులకు క్షమాపణ చెప్పాలి
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్

సురక్షితంగా స్వదేశానికి

## తీసుకొస్తాం

- మస్కట్‌లో చిక్కుకున్న కార్మికులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా



2

# భగవద్గీత, నాట్యశాస్త్రాలకు యునెస్కో గుర్తింపు

**- భారతీయులందరికీ గర్వకారణం: ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ: భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. భారతీయులు ఎంతో పవిత్రంగా భావించే భగవద్గీతకు యునెస్కో గుర్తింపు దక్కింది. భగవద్గీతతో పాటు భరతముని రాసిన నాట్య శాస్త్రానికి కూడా ఈ గుర్తింపు దక్కడం విశేషం. భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి చారిత్రాత్మక గుర్తింపుగా వీటికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు దక్కింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్లో చోటు దక్కించుకున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు.

దీనిపై ప్రధాని ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

# ఏసు మార్గం అనుసరణీయం


**శాంతిని నెలకొల్పుదామన్న సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్య రథం): క్రీస్తు త్యాగాలను స్మరించుకుంటూ.. ఆయన నెలకొల్పిన శాంతి మార్గాన్ని అనుసరిద్దామని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'లోకానికి శాంతి దూతగా వచ్చిన ఏసుక్రీస్తుకు కల్వరి గిరిపై శిలువ వేసిన శుక్రవారం రోజును గుడ్ ఫ్రైడేగా నిర్వహిస్తాం. శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆ దేవదూత శాంతినే ప్రబోధించాడు. అందుకే ఆయన చూపిన మార్గం అనుసరణీయం. ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున జరుపుకునే ఈ పవిత్రదినం ఉపవాసం ఉండి ఆయనకు నివాళి అర్పించడం క్రైస్తవ సోదరులు పాటించే ఆచారం. క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన బోధనలు పాటిస్తూ సర్వమానవ సమానత్వాన్ని,శాంతిని నెలకొల్పేందుకు కృషి చేద్దాం'అని సీఎం పేర్కొన్నారు.

# క్రీస్తు త్యాగాన్ని చాటిన పవిత్ర గుడ్‌ఫ్రైడే

**- మంత్రి నారా లోకేష్**




అమరావతి (చైతన్యరథం): గుడ్ ఫ్రైడే సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మానవాళిని పాపాల నుంచి విముక్తం చేయడానికి ప్రభువైన యేసుక్రీస్తు ఇదే రోజు శిలువ ఎక్కారన్నారు. తన రక్తాన్ని చిందించి మనుషుల పాపాలనూ, దోషాలనూ ప్రక్షాళన చేశారు. క్షమ, శాంతితో కూడిన సందేశాన్ని తన త్యాగంతో యేసుక్రీస్తు చాటిచెప్పిన పవిత్రమైన రోజే గుడ్ ఫ్రైడే అన్నారు.

# బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం

- ఈ వలలో పడి జీవితాలు నాశనం
- ఈ సంస్కృతిని సమూలంగా నిర్మూలిస్తాం
- నిరంతర అవగాహన, కఠినచర్యలతో అడ్డుకట్ట
- దేశానికే ఆదర్శంగా ఉండేలా పటిష్టమైన విధానం తెస్తాం
- ఎక్స్‌లో యువకుడి పోస్ట్‌కు మంత్రి లోకేష్ స్పందన



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయంటూ తనను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో ఒక యువకుడు పెట్టిన ఒక పోస్టుపై మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారు. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేధానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండేలా అత్యంత పకడ్బందీగా ఉంటుందన్నారు. న్యాయ, చట్టపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని, బెట్టింగ్ యాప్‌ల కారణంగా జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇటువంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌ల్లో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూదానికి బానిసైన యువత నైరాశ్యంలో కూరుకుపోయి తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో నేను వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నాను. దీనిని ఆపాలి. బెట్టింగ్ యాప్‌లపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తూ, వాటిని అణిచేసేందుకు కఠినచర్యలతో ఉక్కుపాదం మోపటమే ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం. మొత్తం దేశానికే ఉదాహరణగా నిలిచేలా రాష్ట్రంలో సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తాం

**- మస్కట్‌లో చిక్కుకున్న కార్మికులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా**



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. మస్కట్‌లో చీూాజుజువీ-ూూ ాూూాూవీ కంపెనీలో పని లేకుండా, జీతభత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 9 మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.

కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటుంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తాం

**- మస్కట్‌లో చిక్కుకున్న కార్మికులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా**

- ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్
- సొంత మీడియా ద్వారా అసత్య ప్రచారం
- మంత్రి నిమ్మల ధ్వజం

పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు ఇచ్చిన తీర్పుతో లూటీ, దోపిడీలకు అవకాశం లేని జగన్ మళ్ళీ అధికారం పై కన్నేసి, ప్రజల మధ్య కుల, మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో రూ. 2.62 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సొంత అవినీతి పత్రిక, ఛానల్ ద్వారా అసత్యాలను అచ్చుగుద్ది ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టడమే జగన్ పన్నాగమని ఆయన వ్యవహార శైలిని బట్టి తెలుస్తోందన్నారు. పాస్టర్ ప్రవీణ్ యాక్సిడెంట్ మరణాన్ని మత విద్వేషంగా మలిచి క్రైస్తవుల్లో అలజడి సృష్టించాలనుకున్నారన్నారు. వక్ఫ్ బిల్లుపై రాజ్యసభలో అనుకూలంగా ఓటేసి, బయట విమర్శించి ద్వంద్వ ప్రమాణాల రాజకీయాలకు పాల్పడ్డారు. పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయిన తర్వాత విప్ జారీచేసిన ఘనత జగన్ పార్టీ వైసీపీకే దక్కుతుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. నాస్తికుడైన, దేవుడిని నమ్మని కరుణాకర రెడ్డిని పవిత్రమైన టీటీడీ చైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన పెద్ద తప్పు అన్నారు. టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన కరుణాకర్ రెడ్డి ఆయన కుమార్తె వివాహం ఏ మత సాంప్రదాయం ప్రకారం చేశారో అందరూ చూశారన్నారు. తిరుమలలో డిక్లరేషన్ ఇమ్మంటే..ఇదేమి హిందూయిజం అంటూ మొండికేసి శ్రీవారి దర్శనానికే పోనని చెప్పిన జగన్‌కు నేడు టీటీడీ గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందని మంత్రి నిమ్మల ప్రశ్నించారు. జగన్ హయాంలో టీటీడీలో జరిగిన అవినీతి అంతా కాదన్నారు. గోశాలకు సంబంధించి దాణా, కల్తీ నెయ్యి తదితర విషయాల్లో కోట్లాది రూపాయలను దారి మళ్లించి అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ వికృత చేష్టల ఫలితంగానే రాష్ట్రంలో ఎప్పుడూ లేని ఫలితాన్ని తిరుమల శ్రీవారు.. వైసీపీకి ఇచ్చారన్నారు. జగన్ అక్రమ ఆస్తులు.. 800 కోట్ల రూపాయల విలువైన షేర్లు ఈడీ సీజ్ చేసిందన్నారు. దేశంలో పెద్ద విచారణ సంస్థలన్నీ జగన్‌ను వేలెత్తి చూపుతున్నాయి. ఇప్పటికైనా తప్పులు తెలుసుకొని జగన్ రాజకీయాల నుంచి తప్పుకోవాలి. ప్రజలు కూడా జగన్ మాయమాటలు, కల్లబొల్లి మాటలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి రామానాయుడు పిలుపు ఇచ్చారు.



## ఉమ్మడి అనంతపురం అభివృద్ధిపై

# సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

- డైవర్షన్ రాజకీయాల కోసమే గోశాలపై వైసీపీ డ్రామాలు
- వైసీపీ నేతల అక్రమాలన్నీ వెలికితీస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు
- మడకశిరలో అతిపెద్ద సోలార్ పార్క్, డిఫెన్స్ పరిశ్రమ
- నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విశేష కృషి
- మీడియాతో మంత్రులు అనగాని, సవిత, గొట్టిపాటి, సత్యకుమార్



మడకశిర (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేయనున్నారని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ తెలిపారు. తన అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే కారణంతోనే జగన్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలన్నీ బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు క్యాంపు కార్యాలయాన్ని మంత్రులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి మంత్రులు మాట్లాడారు.

### టీటీడీలో వైసీపీ అక్రమాలు వెలికితీస్తాం: మంత్రి అనగాని

ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు. వైసీపీ నాయకులకు హిందూత్వం మీద నమ్మకం లేదన్నారు. టీటీడీలో వైసీపీ నాయకుల టిక్కెట్ల విక్రయాల అక్రమాలను కూడా బయటకు తీస్తామన్నారు. టీటీడీ గోశాలలో ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ చేశామని, గో సంరక్షణ భేషుగ్గా ఉందని అందరూ కితాబునిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థల్లో జరిగిన అవినీతిని వెలికితీయనున్నట్లు మంత్రి అనగాని స్పష్టంచేశారు.

### చంద్రబాబుతోనే అభివృద్ధి: మంత్రి సవిత

రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు  కర్నాటక సరిహద్దుల్లో ఉన్న మడకశిర అభివృద్ధికి ఇటీవల సీఎం చంద్రబాబు వరాలు కురిపించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి అనంతరం జిల్లా అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందుతున్నాయంటే అందుకు కారణం సీఎం చంద్రబాబునాయుడేనన్నారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి కియా మోటారు పరిశ్రమను తీసుకొచ్చారని తెలిపారు. హెచ్ఎన్ఎస్ కాలువ కోసం సీఎం చంద్రబాబుతోనూ, మంత్రి లోకేష్‌తోనూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామి తరుచూ మాట్లాడుతున్నారన్నారు. మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామన్నారు. మడకశిరలో సాగవుతున్న వక్క పంటను దృష్టిలో పెట్టుకుని, వక్క ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. మరికొన్ని పరిశ్రమలు కూడా తీసుకురాబోతున్నారన్నారు. సత్యసాయి జిల్లాలో అత్యధికంగా అభివృద్ధి జరుగుతున్న నియోజకవర్గం మడకశిర అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు .... మంత్రులు, ఎంపీలను కలిసి నిధులు ఎక్కువగా రాబట్టుకుని, నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష కృషిచేస్తూ మడకశిర రూపురేఖలు మార్చుతున్నారని కొనియాడారు. సూర్య ఘర్ కింద సోలార్ నిధులు ఎక్కువగా తీసుకొస్తున్నారన్నారు.  మడకశిరలోని ఎంజేపీ స్కూల్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి

రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మడకశిరలో విద్యుత్ సమస్యను దృష్టిలో పెట్టుకుని, నియోజక వర్గంలో కొత్తగా మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. తమ ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా చేస్తోందన్నారు. విద్యుత్ సమస్యలనపై తమ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మడకశిరలో సోలార్, పవన విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా  ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పది వేల కనెక్షన్ మంజూరు చేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు పగటి పూట తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పక్కన సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, ఇందుకోసం టెండర్లు సైతం పిలిచామని మంత్రి తెలిపారు. గడిచిన అయిదేళ్లు సోలార్ ప్లాంట్లు పెట్టేవారిని అప్పటి ప్రభుత్వం తరమేసిందన్నారు. దీనివల్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ వెనకబడిపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. దేశంలోనే రాయలసీమను సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అనుకూల ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మడకశిరతో పాటు సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

### రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్: మంత్రి సత్యకుమార్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మెస్ రాజు చేసిన పోరాటం అభినందనీయమన్నారు. మందకృష్ణ మాదిగ వలే యావత్తు మాదిగ సమాజం ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంతో 24 గంటలూ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా కుటీర పరిశ్రమలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. సూర్యఘర్ పథకం వల్ల వినియోగదారుడిగా ఉన్న సామాన్యుడికి సైతం విద్యుత్ ఉత్పత్తిదారుడిగా మారేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మిగులు విద్యుత్‌ను యూనిట్ రూ.2.09 పైసలకు ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశముందన్నారు. మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ ఏర్పాటుకు ఎక్కువ లీజుతో భూసేకరణ చేయనున్నామన్నారు. దీనివల్ల రైతుల జీవితాల్లో వెలుగురావడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాలు లభించనున్నాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు.

### ప్రజల దృష్టిని మరల్చడానికే గోశాల అంశం

తమ అవినీతి బాగోతాలు బయటకొస్తున్నాయని గ్రహించిన ప్రజల దృష్టిని మళ్లించడానికి సున్నితమైన టీటీడీ గోశాలను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు వివేకా హత్య కేసులో శరీరం మొత్తం రక్తగాయాలున్నా గుండెపోటు పేరుతో రాజకీయం చేశారన్నారు. కోడికత్తి ఘటన విషయంలోనూ ఇలాగే డ్రామాలు ఆడారన్నారు. తాజాగా వైసీపీ నాయకుల అవినీతి, మద్యం అమ్మకాల్లో మింగేసిన వేల కోట్ల రూపాయలపై సిట్ ముందుకు విచారణకు రావాల్సి వస్తోందన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం కూడా వైసీపీ నాయకుల అవినీతి బాగోతాన్ని సిట్ ద్వారా బయటకు తీసుకొస్తున్నామన్నారు. అభివృద్ధి మీద, ప్రజా సంక్షేమం వారు మాట్లాడానికి ఏమీలేదన్నారు. అబద్ధపు, అసత్య ప్రచారాలు చేస్తూ, తమ రోత పత్రికలో రోత రాతలు రాస్తూ ప్రజల దృష్టికి మరల్చడానికి గోశాల డ్రామా మొదలెట్టారన్నారు.  గత నాలుగు నెలలో వయస్సు మీరడం వల్ల 44 గోవులు మరణించడడం వాస్తవమేన్నారు. ఆరునెలలకు వైసీపీహయాంలో 79గోవులు మరణించాయని, ఆనాడు తమ కూటమి నాయకులు రాజకీయం చేయలేదనే విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. హిందూత్వం మీద, హైందవ మతం మీద నమ్మకంలేని వారు, అధికారం అడ్డం పెట్టుకుని వందల కోట్లు దోచేసిన వారు, టీటీడీని అమ్మేయాలని ప్రయత్నించిన వారు ఇవాళ గోశాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.  జగన్ ఏనాడైనా సతీసమేతంగా టీటీడీ బ్రహ్మోత్సవాలకు వెళ్లారా..అని మంత్రి సత్యకుమార్ యాదవ్ నిలదీశారు. భూమన కరుణాకరరెడ్డి తనయుడు ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడానికి ఒక ఫ్యాక్టరీనే తయారు చేశాడన్నారు. భూమన తనయుడి ఎన్నికల అక్రమాలు బయటకొస్తున్నాయనే ఈ  డ్రామాకు తెరతీశారని మండిపడ్డారు. రక్షణ కల్పిస్తామని ఎస్పీ చెప్పినా కూడా గోశాలకు పోలేదని, ప్రజలు వాళ్ల డ్రామాలు గుర్తించారని అన్నారు. కల్తీ మద్యంలో భాగస్వామ్యులందరూ శిక్ష అనుభవించాల్సిందేనన్నారు.

ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సభ్యుడు పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టీసీఎస్‌కు భూ కేటాయింపులపై విమర్శలు అర్థరహితం

### - వైసీపీ నేతలపై ఎంపీ భరత్ ఆగ్రహం

విశాఖపట్నం (చైతన్యరథం): టాటా గ్రూపునకు చెందిన టీసీఎస్ సంస్థకు విశాఖలో భూముల కేటాయింపుపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విశాఖ ఎంపీ శ్రీభరత్ మండిపడ్డారు. వైసీపీ నేతల వ్యాఖ్యలను ఖండించారు. దేశంలో పేరున్న, నమ్మకమైన టాటా వంటి కంపెనీ రాష్ట్రానికి వస్తే.. దానిని చూసి మరిన్ని కంపెనీలు వస్తాయన్నారు. సమాజంలో మంచి పేరున్న కంపెనీని ఆహ్వానిస్తే.. అనుకున్న దానికంటే ఎక్కువ పెట్టుబడులు. ఎక్కువ ఉద్యోగాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. టాటా సంస్థను విమర్శించేంత స్థాయి వైసీపీకి లేదని, ఎప్పటికీ రాదని స్పష్టం చేశారు. అక్కడ ఎకరం ఎంత ధరకు ఇచ్చామన్నది ప్రధానం కాదని, ఐటీ రంగంలో అగ్రస్థానంలో ఉన్న కంపెనీ విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేయనుండటం ముఖ్యమన్నారు. ఈ క్యాంపస్ ద్వారా 12 వేల ఉద్యోగాలు వస్తాయన్నారు. విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి టీసీఎస్ రాక గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ రావటంతోనే ఐటీ రంగంలో హైదరాబాద్ దశ మొత్తం మారిపోయిందన్నారు. వైసీపీ పేటీఎం బ్యాచ్‌కి ఇవన్నీ అర్థం చేసుకునే శక్తి లేదని ఎంపీ భరత్ అన్నారు.

# ఈ-చెక్ థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్

- నేటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- షాపులు, ఇళ్లలో ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను సేకరించాలి
- ఈ కలెక్షన్ సెంటర్లుగా ఆర్ఆర్ఆర్ సెంటర్లు
- వాటిని మెప్మా మహిళలకు అప్పగించాలి
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ

అమరావతి(చైతన్యరథం): స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం జరిగే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి, చైర్మన్ పట్టాభిరామ్‌తో పాటు అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు హాజరయ్యారు. కార్యక్రమం నిర్వహణ, చేయాల్సిన ఏర్పాట్ల పై మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతుందని, ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో 12 నెలల పాటు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా రాష్ట్రాన్ని వంద శాతం స్వచ్ఛతగా మార్చాలనేది సీఎం లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే మూడు నెలలు పూర్తికాగా ఈనెల అంటే 19వ తేదీ శనివారం ఈ-చెక్ అనే థీమ్‌తో కార్యక్రమం నిర్వ హించాలని సూచించారు. వరుసగా మూడునెలల పాటు సీఎం చంద్రబాబు ఏదో ఒక జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేవలం మున్సిపల్ కమిషనర్లు మాత్రమే కాకుం డా అన్ని శాఖల అధికారులు, ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా తీసుకో వాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ-చెక్ అంటే అన్ని




మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు, దుకాణాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీయూ జ్ చేయడం కోసం మున్సిపాలిటీల్లో ప్రత్యేకంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీల్లో ఉన్న ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్లుగా మార్చనున్నట్లు చెప్పారు. ఈ సెంటర్లలో ఈ-వేస్ట్‌ను సేక రించేందు కు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. ఇళ్లు, దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణా లను ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్లలో ఇవ్వడం ద్వారా వారికి తగినంత నగదు కూడా చెల్లిస్తా రని వివరించారు. ఇదే సమయంలో మహిళలకు కూడా ఉపాధి కలగనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో మొత్తం 222 ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్లు అందుబాటు లోకి రానున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉండే మహిళా సంఘాల్లోని సభ్యులు కూడా ఈ-వేస్ట్ సేకరించేలా అవకాశం ఉంటుందన్నారు. ఇలా సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీయూజ్ చేసేందుకు ఉపయోగించేలా పలు కంపెనీలు ముందుకొస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం శనివారం ఒక్కరోజు మాత్రమే కాకుండా ఈ-వేస్ట్ తొలగింపునకు నిత్యం అందుబాటులో కలెక్షన్ సెంటర్లు ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. శనివారం నుంచి జరిగే ఈ-వేస్ట్ కలెక్షన్ కోసం మున్సిపల్ కమిషనర్లు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని విజయవంతం చేయాలని సూచించారు. శనివారం నెల్లూరులో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివ స్ కార్యక్రమంలో నారాయణ పాల్గొననున్నారు.

# వైసీపీ నేత భూకబ్జా



- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన హోంమంత్రి అనిత

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. హోంమంత్రి వంగలపూడి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ అర్జీలు స్వీకరించారు. వైసీపీకి చెందిన పి.రామిరెడ్డి అనే వ్యక్తి పచ్చికా పల్లం గ్రామంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించు కోవడమే కాకుండా.. పక్కనే తన తల్లి పేరు మీద ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందుకు యత్నిస్తు న్నాడని చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కొనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తన భర్త చనిపోయాక తన అత్తమామలు, మరదలు తాము కెనడాకు వెళుతున్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా మోసం చేశారని గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. అర్జీలు స్వీకరిం చిన నేతలు విచారించి అధికారులతో ఫోన్‌లో మాట్లా డి సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

– నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి చెం దిన షేక్ ముసీర్‌బాషా సమస్యను వివరిస్తూ గ్రామం లోని ఖాజీనగర్ కాలనీలోని ఎంపీయూపీ ఉర్దూ ప్రైమరీ స్కూల్‌లో 8వ తరగతి వరకు ఉందని..ఇందు లో 9, 10వ తరగతి విద్యార్థులు కూడా చదువుకు నేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.


– తమ గ్రామంలోని హిందూ స్మశాన వాటిక, చిన్నచెరువును కబ్జాదారులు ఆక్రమించుకున్నారని ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామానికి చెందిన బోజర్ల వెంకట కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. వాటిని కబ్జా నుంచి విడిపించాలని కోరాడు.

– పూర్వం నుంచి వెళుతున్న దారి నుంచి తమ భూమిలోకి వెళ్లకుండా నూతక్క విష్ణువర్ధన్‌రావు అడ్డు కుంటున్నాడని గుంటూరు జిల్లా తెనాలి మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన పావులూరి లక్ష్మి తెలిపారు. దాంతో నాలుగేళ్లుగా తమ పొలం బీడుగా ఉంచుకోవాల్సి వస్తుందని.. అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

– తాము మెగా(మెయిల్) కంపెనీ తరపున సబ్ కాంట్రాక్ట్ చేశామని.. దానికి సంబంధించిన బిల్లు రూ.19,37000 ఆరేళ్ల నుంచి ఇవ్వడం లేదని నెల్లూరుకు చెందిన సవేంద్రబాబు ఫిర్యాదు చేశారు. దాంతో అప్పులపాలై ఇంటి పోషణ కూడా కష్టంగా మారిందని.. కంపెనీ నుంచి బిల్లు వచ్చేలా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తన పేరుపై ఉన్న పొలాన్ని పైడమ్మ అనే మహిళ పేరుపైకి మార్చారని విజయ నగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఆదినారాయణ ఫిర్యా దు చేశారు. దానిని ఆమె అమ్మి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుందని.. దానిని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తమకు చెందిన భూమిని మరొకరు ఆక్రమించు



కుని నాగిరెడ్డి అనే వ్యక్తికి అక్రమంగా అమ్మారని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన పి.లక్ష్మీదేవమ్మ తెలిపారు. విచారించి న్యాయం చేయాలని కోరారు.





## ఎస్సీ వర్గీకరణ.. రిజర్వేషన్ మార్గదర్శకాలు విడుదల

అమరావతి(చైతన్యరథం): ఎస్సీ వర్గీకరణపై ఉపకులా లకు వర్తించే రిజర్వేషన్లను నిర్వచిస్తూ ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.ఎస్సీ వర్గీకరణకు సంబంధిం చి గురువారం ప్రభుత్వం గెజిట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రిజర్వేషన్ నిబంధనలు, మార్గదర్శ కాలు విడుదల చేస్తూ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొంది. దీని ప్రకారం.. మొదటి గ్రూప్‌లో ఉన్న రెల్లి సహా 12ఉపకులా లకు 1శాతం రిజర్వేషన్ వర్తించనుం ది. రెండో గ్రూప్‌లో ఉన్న మాదిగ సహా 18 ఉపకులా లకు 6.5 శాతం రిజర్వే షన్, మూడో గ్రూప్‌లో ఉన్న మాల సహా 29 ఉపకులాలకు 7.5శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఎస్సీ వర్గీకరణ కింద మొత్తం 15 శాతం రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం నిబంధనలు జారీచేసింది. మొత్తం 200రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడు కేటగిరిల్లోనూ మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక వేళ అర్హులు లేకుంటే తదుపరి నోటిఫికేషన్లు ఖాళీలను బదలాయిస్తామని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# విపత్తుల్లో అగ్నిమాపక సిబ్బంది సేవలు భేష్






- కొత్త టెక్నాలజీ ద్వారా ప్రమాదాల నివారణ
- ఆ శాఖకు కొత్త వాహనాలు అందిస్తున్నాం
- మాక్‌డ్రిల్‌లో హోంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ(చైతన్యరథం): అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఏపీ విపత్తు స్పంద న, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ట్రెండ్ సెట్‌మాల్‌లో శుక్రవారం అగ్నిప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా సిలిండర్ లీకేజీ నియంత్రణను తడి బట్టతో ఆర్పే విధానంపై అవగాహన కల్పించారు. అలాగే మాల్స్‌లో ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను ప్రదర్శించారు. జపాన్ నుంచి కొనుగోలు చేసిన అధునాతన టర్న్ టేబుల్ వాహనం 55 మీటర్ల ఎత్తైన మాల్స్‌లో అందించే సేవలు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హోంమంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అగ్ని ప్రమా ద రహితంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా మాల్స్‌లో అనుకోని రీతిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించటం జరిగిందన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాప క వారోత్సవాలు జరుగుతుంటాయన్నారు. ఇందుకు 1944, ఏప్రిల్ 14న ముంబాయి ఓడరేవులో జరిగిన అతిపెద్ద అగ్ని ప్రమాదం కారణమని వివరించారు. అందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోవటం, 87 మంది గాయాలపాలవటం జరిగిందన్నా రు. అమరవీరుల జ్ఞాపకార్ధంగా ఈ వారోత్సవాలు జరుపుకుంటున్నామని వివరించారు. వారంరోజుల పాటు అగ్ని ప్రమాదాలపై వివిధ కార్యక్రమాలు జరుగుతాయని, 2025కి అగ్ని సురక్షిత భారతదేశం తయారుకావాలనే ముఖ్య సందేశంతో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అగ్ని మాపక సిబ్బంది సేవలు ఎనలేనివని, ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉంటూ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడతారన్నారు. విజయవాడ వరద సమయంలో 2 వేల ఇళ్లను ఫైర్ సిబ్బంది 150 ఫైర్ ఇంజన్లతో ఇళ్లను, రోడ్లను శుభ్రం చేశారన్నారు. కూటమి



ప్రభుత్వం వచ్చాక ఫైర్ విభాగం ఆధునీకీకరణకు రూ. 250 కోట్లు కేటాయించామన్నారు. మాల్స్ సహా ఎత్తైన ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వాహనాలు కొనుగోలు చేశామన్నారు.. జపాన్ నుంచి 3 వాహనాలు కొనుగోలు చేశామన్నారు. అందులో విజయవాడలో రూ. 10 కోట్ల తో అధునాతన టర్న్ టేబుల్ వ్యాన్, వైజాగ్‌లో రూ.20 కోట్లతో ఒక వాహనం, అదేవిధంగా తిరుపతిలో ఒక వాహనం కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలు 55 మీటర్ల ఎత్తు వరకు తమ సేవలను అందించనున్నాయన్నారు. ఫైర్ విభాగంలో అవసరమైన 190 కొత్త వాహనాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. టెక్నాలజీ వినియోగించి అగ్ని ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ విభాగంలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అగ్నిమాపక కార్యాలయాలు లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణాసంచా పేలుడులో ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమని ప్రశంసించా రు. పెద్ద నగరాల్లో అగ్ని ప్రమాదాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్ర మాలు చేపట్టాలని వివరించారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణకు చాలా బాగా డెమో చేసి చూపించారన్నారు. విజయవాడ వరదల్లో అగ్ని మాపక సిబ్బంది సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సంచాలకులు మురళీమోహన్, అడిషనల్ డైరెక్టర్లు జి.శ్రీనివాసులు, టి.ఉదయ్‌కుమార్, రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఈ.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాలేయ వ్యాధులపై అవగాహన ఉండాలి

**జీవనశైలి మార్పుతో సంరక్షించుకోవాలి - వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్**




అమరావతి(చైతన్యరథం): సరైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా జబ్బుల ను అరికట్టవచ్చుని వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఏప్రిల్ 19న ప్రపంచ కాలేయ దినం(వరల్డ్ లివర్ డే) సందర్భంగా ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. సరైన జీవన విధానంలో కాలేయ వ్యాధులను అరికట్టడానికి సరైన ఆహారం, జీవన అలవాట్లను అనుసరించాలని పిలుపు నిచ్చారు. 'ఆహారమే మందు' అనే ఇతి వృత్తంతో ప్రజల్లో సరైన పోషకాలతో కూడిన ఆహారం ద్వారా కాలేయ వ్యాధులను అరి కట్టే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి ఈ ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని జరపటానికి ప్రపంచవ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అనారోగ్యకర ఆహారం, ఊబకాయం, మద్యపానం, మధుమేహం, అపరిశుభ్రత, అనియంత్రిత సెక్స్, శరీరంపై టాటూలు వేయించుకోవడం, వాడిన సిరంజీలను తిరిగి వాడడం, హెప టైటిస్ నిరోధక టీకాలు వేయించుకోకపోవడం వల్ల కాలేయ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకా శం ఉందని తెలిపారు. జీర్ణ ప్రక్రియ, శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడం, రక్త ప్రసరణ సవ్యంగా జరగడంలో కాలేయం ప్రముఖ పాత్ర వహిస్తుందని, ప్రజలు ఆహార, జీవన అలవాట్లపై తగు శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. జీవన ప్రక్రియకు అవస రమైన వందలాది రసాయనా లను తయారు చేసే కాలేయంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 38 శాతం ప్రజల్లో ఫ్యాటీ లివర్ (కాలేయంపై కొవ్వు పేరుకుపోవడం)పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాలేయం ప్రాధాన్యత దృష్ట్యా సరైన "ఆహారం-సరైన జీవన శైలి" అవలం బించడానికి ప్రపంచ కాలేయ దినం సందర్భంగా ప్రజలు దీక్షబూని ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 20న స్వర్ణాంధ్ర సారథి అసెంబ్లీ ప్రసంగాల పుస్తకావిష్కరణ

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న స్వర్ణాంధ్ర సారథి అసెంబ్లీ ప్రసంగాల పుస్తకావిష్కరణ జరగనుంది. ఈ పుస్తకాన్ని జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్, టీడీపీ పొలి ట్‌బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్, విక్రమ్ పూల సంకలనం చేశారు.

రెండు సంపుటాలు (1995-2003), (2004- 2014) ఉన్న పుస్తకాలను అసెంబ్లీ కమిటీ హాలులో ఈ నెల 20న ఉదయం 11 గంటలకు ఆవిష్కరిస్తారు. ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథులుగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మాజీ కేంద్రమంత్రి అశోకగజపతిరాజు, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్, ప్రముఖ జాతీయ జర్నలిస్టు, రచయిత ఎస్.వెంకటనారాయణ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ జనార్దన్ ఒక ప్రకటనలో కోరారు.



# పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలల నిర్మాణం

- గత ప్రభుత్వం ఆర్భాటంగా పనులు మొదలెట్టి మధ్యలో వదిలేసింది
- రూ.8,800కోట్లకు కేవలం రూ.2100 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది
- రెండేళ్లలో అందుబాటులోకి పెనుకొండ వైద్య కళాశాల
- మీడియాతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో 10 వైద్య కళాశాలలను పీపీపీ (ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్య) విధానంలో నిర్మించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల అందుబాటులో వుండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 17 కొత్త వైద్య కళాశాలలను మంజూరు చేసిందన్నారు. అయితే వీటి ఏర్పాటు ప్రభుత్వ రంగంలోనా, ప్రైవేటు రంగంలోనా అన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలేసిందన్నారు. ఈ కళాశాలల ఏర్పాటు కోసం రు. 8800 కోట్లు ఖర్చు పెట్టాల్సి వుండగా గత ప్రభుత్వం ఆర్భాటంగా పనులు మొదలు పెట్టి గడచిన నాలుగేళ్ల కాలంలో 14 శాతం పురోగతిని చూపించి కేవలం రూ. 2100 కోట్లు ఖర్చు పెట్టిందని, అందులో కాంట్రాక్టర్లకు కేవలం రూ.1400 కోట్లు మాత్రమే చెల్లించి పనులు అసంపూర్తిగా వదిలి వెళ్లిందన్నారు. ఈ ఖర్చు పెట్టిన నిధులు కూడా.. నాబార్డ్ ఇచ్చినవి, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం కింద అందించిన నిధుల నుండి మాత్రమే ఖర్చుపెట్టారు తప్ప సొంతంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టిందన్నారు. నాలుగేళ్ల కాలంలో గత ప్రభుత్వం ఒక్క కళాశాలను కూడా పూర్తి చేసిన పాపాన పోలేదన్నారు. పెనుకొండలో వైద్యకళాశాలకు పునాదులు వేసి కేవలం ఒక అంతస్తు మాత్రమే వేసి అసంపూర్తిగా గత ప్రభుత్వం వదిలేసిందని, ఈ విషయం స్థానిక ప్రజలకు తెలియంది కాదన్నారు. వైద్య కళాశాలల్ని పూర్తి చేసేశాం అంటూ గొప్పలు చెప్పుకొచ్చారని, వాస్తవ పరిస్థితి చూస్తే అందుకు పూర్తి భిన్నంగా ఉందన్నారు. 5 కళాశాలలను పూర్తి చేశామని చెప్పిన గత ప్రభుత్వం వాటిని అరకొరగా నిర్మించి సమీపంలోని వైద్యశాలలకు అనుసంధానించిందని, కేంద్ర ప్రభుత్వ వైద్య మండలి పరిశీలకుల బృందం వీటిని పరిశీలించినపుడు 50 శాతానికి పైగా సిబ్బంది కొరత వున్నట్లు నిర్ధారణయ్యిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఇందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో నిర్మించిన వైద్య కళాశాల విషయాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం చేసిన ఇటువంటి నిర్వాకాల కారణంగా నాణ్యమైన వైద్య విద్యను అందరికీ అందుబాటులోకి తేవటం తమ ప్రభుత్వానికి పెను సవాలుగా మారుతోందన్నారు. ఎక్కడ చూసినా సిబ్బంది కొరత కనిపిస్తోందని, సరిపడా అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు , సీనియర్ రెసిడెంట్లు లేరని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 50 శాతం మేర సిబ్బంది కొరత ఉందని, సరిపడా బోధనా సిబ్బంది లేకుండా, అరకొర వసతులతో వైద్య కళాశాలల్ని గత ప్రభుత్వం ప్రారంభించడం వల్ల నాణ్యమైన వైద్య విద్యను అందించే పరిస్థితి లేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

### పేదలకు ఉచిత వైద్యానికి కట్టుబడి ఉన్నాం

ఉన్న వైద్య వ్యవస్థలను పటిష్టం చేసి నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చే అంశంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. నాణ్యమైన వైద్య సేవలను అందించడం కోసం ఆయా విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులను రిక్రూట్ చేసుకోవటం సమస్యగా మారుతోందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం 10 వైద్య కళాశాలలను పీపీపీ (ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్య) విధానంలో నిర్మించాలని నిర్ణయించిందని మంత్రి సత్యకుమార్ వివరించారు. భూమి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వ భాగస్వామ్యం వుంటుందని, వసతులు, నిపుణుల నియామకం వంటి అంశాలకు ప్రైవేట్ భాగస్వాములు బాధ్యత వహిస్తారని చెప్పారు. అయితే కళాశాలల యాజమాన్య హక్కు మాత్రం ప్రభుత్వం వద్దే వుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)లను ఆహ్వానించామని, ఇందుకు భారీగానే స్పందన అందుతోందని వివరించారు. 33 ఏళ్ల పాటు లీజు ప్రాతిపదికపై వీటిని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తామని, ఇందులో నాణ్యమైన వైద్య సేవలను అందించటం అత్యంత ప్రధానమైన షరతు అని ఆయన వివరించారు. ఏది ఏమైనా వైద్య కళాశాలల ద్వారా..అది ప్రభుత్వం లేదా ప్రైవేటు యాజమాన్యంలో వున్నప్పటికీ పేదలకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. అదే విధంగా విద్యార్థులకు ఎటువంటి నష్టమూ జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ప్రైవేటు వైద్య కళాశాలల్లో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తన హయాంలోనే ప్రభుత్వ వైద్య కళాశాల్లో సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఫీజుల విధానాన్ని తేవటాన్ని ఎలా సమర్ధించుకుంటారని మంత్రి నిలదీశారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఫీజుల విధానం వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు తేడా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా ప్రైవేట్ కళాశాలల్లాగ ఫీజుల వ్యవస్థను తీసుకొచ్చి పేద విద్యార్థుల నోట జగన్ మట్టి కొట్టారు. అయితే ఇటువంటి అడ్డంకులన్నింటినీ అధిగమించి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్రుషి చేస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సందర్భాల్లో వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కూడా అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. పెనుకొండ వైద్య కళాశాలను రాబోయే రెండేళ్లలో అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# క్రైస్తవులు చంద్రబాబు, లోకేష్‌కు రుణపడి ఉంటారు

- ఈస్టర్ సందర్భంగా గౌరవ వేతనం జమ చేశారు
- యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు
- జగన్‌రెడ్డి వారిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారు
- నాడు వారి భూములను కబ్జా చేసినా పట్టించుకోలేదు
- సీఎం చంద్రబాబు వారిపై గౌరవాన్ని చాటుకున్నారు
- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి జోసఫ్ ఇమ్మాన్యుయేల్



మంగళగిరి(చైతన్యరథం): ఈస్టర్ సందర్భంగా 8427 మంది పాస్టర్లకు రూ.35 వేల చొప్పున రూ.30 కోట్లు విడుదల చేసిన సీఎం చంద్రబాబుకు రాష్ట్రంలో క్రైస్తవులకు తరపున, పాస్టర్ల తరపున కృతజ్ఞతలు చెబుతున్నామని మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిరాల జోసఫ్ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువగళం పాదయాత్ర సమయంలో కొంతమంది పాస్టర్లు లోకేష్‌ను కలిసి పాస్టర్లకు గౌవర వేతనం ఇవ్వాలని నాడు వినతులు ఇవ్వగా లోకేష్ హామీ ఇచ్చారు. మాట నిలబె ట్టుకుంటూ నేడు రూ.30 కోట్లు విడుదల చేసేలా కృషి చేశారు. పవిత్రమైన రోజున సీఎం చంద్రబాబు క్రైస్తవులకు శుభవార్త చెప్పి గౌరవాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ఆయన హయాంలో క్రైస్తవులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే కానీ ఏ ఒక్క పని కూడా చేయలేదన్నారు. ఆ నాడు చంద్రబాబు క్రైస్తవుల కోసం ఆలోచించి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. రాజ్యాంగ ఫలాలను క్రైస్తవులకు అందజేయాలనే సంక ల్పంతో.. సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో క్రైస్తవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100 కోట్ల నిధులు కేటాయించి క్రైస్తవుల కోసం ఆలోచించిన వ్యక్తి చంద్రబాబు అని ప్రశంసించారు. చంద్రబాబు క్రైస్తవ భవనాన్ని 2 ఎకరాల్లో రూ.10 కోట్లతో నిర్మించాలని నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే.. అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి దానిని నిర్వీ ర్యం చేశాడని ధ్వజమెత్తారు. ఆ భవనం నిర్మించాలని అనేక సార్లు విన్నవించినా దున్న పోతు మీద వాన పడినట్లు వ్యవహరించారని మండిపడ్డారు. నేడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మళ్లీ రూ.10 కోట్ల నిధులు విడుదల చేసి ఆ భవనం నిర్మించి పూర్తి చేయా లని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. భవనం పనులు ఇప్పటికే మొద లుపెట్టారని వివరించారు. జగన్‌రెడ్డి క్రైస్తవులకు చేసింది శూన్యమన్నారు.

### క్రైస్తవుల పథకాలు రద్దు చేసిన జగన్‌రెడ్డి

క్రైస్తవుల్లో ఉన్న పేదలకు చంద్రబాబు హయాంలో రూ.50 వేల చొప్పున పెళ్లి కాను కను 5 వేల మందికి అందజేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ.లక్ష ఇస్తామని చెప్పి ఉన్న పథకాన్నే రద్దు చేశాడు. జెరూసలేం యాత్రకు రూ.40 వేల ఆర్థిక సాయాన్ని చంద్రబాబు అందజేశారు. రూ.40 వేలను రూ.75 వేల చేస్తామని చెప్పి ఆ పథకాన్ని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారు. చంద్రబాబు క్రైస్తవ శ్మశాన వాటికలను అభివృద్ధి చేశారు. కాంపౌడ్ వాల్స్ నిర్మించారు. మౌలిక సౌకర్యాలు కల్పించారు. జగన్‌రెడ్డి క్రైస్తవ స్మశా నాల కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోగా క్రైస్తవ ఆస్తులను వైసీపీ నాయకు లు కబ్జా చేశారు. గుంటూరులో క్రైస్తవుల స్మశానం కోసం 17 ఎకరాల భూమిని చంద్ర బాబు కేటాయించారు. జగన్‌రెడ్డి వచ్చాక ఆ 17 ఎకరాల భూమిలో తవ్వకాలు జరిపి సర్వ నాశనం చేశాడు. చర్చిల నిర్మాణాలకు, మరమ్మతులకు చంద్రబాబు నిధులు కేటా యించి ప్రోత్సహించారు. రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలు, రూ.కోటి ఇచ్చి క్రైస్తవుల పట్ల ఉన్న గౌరవాన్ని చంద్రబాబు చాటుకున్నారు. చర్చిల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా క్రైస్తవుడని చెప్పుకునే జగన్‌రెడ్డి కేటాయించలేదు. అందుకే ప్రజలు 11 సీట్లిచ్చి ఓడగొట్టారు. ఎంతోమంది క్రైస్తవులు, ఎస్సీలను జగన్‌రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కరోనా సమయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాడని సుధాకర్‌ను వేధించి చంపారు. జగన్‌రెడ్డి ఇంటి సమీపంలో దళిత యువతిపై అత్యాచారం చేసి చంపినా పట్టించుకోలేదని తెలిపారు. క్రైస్తవులు, దళితులు, మైనార్టీలను జగన్‌రెడ్డి పాలనలో సర్వనాశనం చేశాడు..సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు క్రైస్తవ సమాజం రుణపడి ఉంటుందని తెలిపారు.



# మైనార్టీలను మభ్యపెడుతున్న జగన్‌రెడ్డి

- సుప్రీంకోర్టులో పిల్ అంటూ మరో నాటకం
- టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

అమరావతి(చైతన్యరథం): వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జగన్‌రెడ్డి పార్టీ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసి మైనార్టీలను మభ్యపెట్టే ప్రయత్నం చేసిందని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. వక్ఫ్ బిల్లు సవరణ చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో మొత్తం 73 పిల్స్ దాఖలు కాగా అందులో వైసీపీ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్‌ఖాన్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు పెండింగ్‌లో పెట్టిందన్నారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పెండింగ్‌లో ఉంచినట్లు సమాచారం ఉందన్నారు. కానీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ ఇతర పార్టీలు, ముస్లిం సంస్థలతో పాటు వైసీపీ పార్టీ వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పిల్ దాఖలు చేశామని ఊదరగొడుతున్నారని, కావాలనే ఆలస్యంగా కోర్టుకు దాఖలు చేసి ఈ రకమైన ప్రచారానికి తెరతీశారని పేర్కొ న్నారు. ఇలా ఫేక్ ప్రచారం చేసుకోవటం జగన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని, మైనా ర్టీలను మభ్య పెడుతున్నారన్న విషయాన్ని ముస్లిం సమాజం తెలుసుకోవాలని సూచించా రు. వక్ఫ్ సవరణ బిల్లును లోకసభలో వ్యతిరేకించి, రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేసిన విషయం బయటకు పొక్కటంతో మైనార్టీల్లో వైసీపీ పార్టీపై వచ్చిన ఆగ్రహాన్ని పసిగట్టిన జగన్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిల్ అంటూ మరో నాటకానికి తెర లేపాడన్నారు. జగన్‌రెడ్డి నైజాన్ని తెలుసుకుని ఆయన మాయ నుంచి బయటపడాలని సూచించారు.

# గో భక్షణ చరిత్ర జగన్‌రెడ్డి కుటుంబానిదే

- బ్రిటీష్ కాలంలోనే గోమాంసం సప్లై చేశారు
- హిందూ మతంపై దాడి చేయడమే వారికి తెలుసు
- గత పాలనలో గోమరణాల జాబితా మాయం చేశారు
- అబద్ధాలతో సవాల్ చేసి కరుణాకర్‌రెడ్డి తోక ముడిచాడు
- దొంగ ప్రమాణాలు చేసే ఆయనను ప్రజలు నమ్మరు
- భూమన, సుబ్బారెడ్డి శ్రీవారి ఖజానాను లూటీ చేశారు
- గో దాణాలో కూడా హరినాథ్‌రెడ్డి కమీషన్లు నొక్కారు
- నాడు ఆలయాలపై దాడులు చేసి నేడు నీతి కబుర్లా
- హౌస్ అరెస్ట్ చేస్తే బయటకు ఎలా వచ్చారు?
- పల్లాపై రోజా ఏకవచన వ్యాఖ్యలు సిగ్గుచేటు
- వెంటనే యాదవులకు క్షమాపణ చెప్పాలి
- యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్



మంగళగిరి(చైతన్యరథం): బ్రిటీష్ కాలంలో తెల్లదొరలకు గో మాంసం సప్లై చేసి గో భక్షణకు పాల్పడి కాంట్రాక్టులు కొట్టేసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డి కుటుంబానిదని, నాటి నుంచి హిందుత్వంపై దాడి చేయడమే పనిగా పెట్టుకుందని యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయాలు, హిందుత్వంపై దాడులు చేసిన వ్యక్తు లే నేడు ఆలయాల ప్రతిష్ట గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుపై ఏక వచ నంతో మాట్లాడిన రోజా వెంటనే యాదవ సామాజికవర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధాలతో సవాల్ చేసిన కరుణాకర్‌రెడ్డి సవాల్‌ను నిలబెట్టుకోలేక దొంగ నాటకాలతో తోకముడిచారు. పోలీసుల నిబంధనలకు అనుగుణంగా మేము గోశాలకు వెళ్లాం..వైసీపీ నేతల సవాల్‌ను స్వీకరించి మేము గోశాల్లో ఉన్న వాస్తవ పరిస్థి తులను ప్రజలకు తెలియజేశాం. గతంలో టీటీడీకి సంబంధించిన తొక్కిసలాటలో బాధి తుల ఆసుపత్రిలో ఉంటే ముఖ్యమంత్రే ఒకరిద్దరితో వెళ్లి పరామర్శిస్తే..జగన్‌రెడ్డి ఆసు పత్రిపైకి దాడికి వచ్చినట్లు మందను వేసుకువచ్చి ఆసుపత్రిలో తొక్కిసలాట బాధితులను ఇబ్బంది పెట్టారు. అదేవిధంగా కరుణాకర్‌రెడ్డి తన మూకలతో వచ్చి డ్రామాలు ఆడాలని చూశారు. పోలీసులు నిబంధనల మేరకు ఒకరిద్దరితో వస్తే ఎవరూ అడ్డుకునే వారు లేరు. మా నాయకులు పల్లా శ్రీనివాసరావును మాజీ మంత్రి రోజా ఏకవచనంతో మాట్లా డటాన్ని ఖండిస్తున్నాం.. రోజా వెంటనే యాదవ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షిలో అబద్ధపు రాతలు ప్రజలు గమనిస్తున్నారని హితవుపలికారు.

**వైసీపీ పాలనలో గోమరణాల జాబితా మాయం చేశారు**

గత ప్రభుత్వ హయాంలో గోశాలలో ఎన్ని గోవులు మరణించాయో జాబితా తెమ్మం టే ఆ జాబితానే లేదు. హరినాథ్‌రెడ్డి ఆ రికార్డులను మాయం చేశాడు. 04.04.2024న 17 గోవులు, 05.20.2024లో 18 గోవులు చనిపోయినట్లు సాక్షిలో రాశారు. ఇది వాళ్ల సాక్షి పత్రికలో చూపించిన లెక్కలు. అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి..అప్పుడు ఉన్న టీటీడీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి. అదే ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ఫిబ్రవరిలో 13 గోవులు, మార్చిలో 12 గోవులు చనిపోయాయని సాక్షిలోనే రాశారు. దీని ప్రకారం చూస్తే.. నెలకు 17 గోవులకు పైనే వైసీపీ హయాంలో చనిపోయాయి. గతంలో మరణిం చిన గోవులు, లేగదూడల మరణాలపై కరుణాకర్‌రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించా రు. తమ ప్రభుత్వంలో టీటీడీ గౌరవాన్ని పెంచేలా భక్తుల సౌకర్యాల విషయంలో కాని టీటీడీలో ఎక్కడే కాని లోటు లేకుండా చూస్తున్నాం. టీటీడీలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించింది అన్న ఎన్టీఆర్. రాజకీయాలకు అతీతంగా నేడు టీటీడీ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నాడు హరినాథ్‌రెడ్డి గోవులకు పెట్టే దాణాలో కూడా కమీషన్లు కొట్టే శాడు.. మళ్లీ గోవుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు.

**స్వామి వారి దర్శనాల పేరుతో దోచుకున్నారు**

ప్రశాంతంగా ఉన్న టీటీడీలో అలజడులు సృష్టించేందుకు వైసీపీ నేతలు యత్నిస్తు న్నారు. రాజకీయ ఉనికి కోల్పోయిన వైసీపీ పార్టీ, ప్రజలు తిరస్కరించి వైసీపీ పార్టీ ఈ విధమైన చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటు. గతంలో పింక్ డైమెండ్ అంటూ అసత్యాలు చెప్పారు. అధికారం అడ్డుపెట్టుకుని స్వామి వారి ఖజానాను కొల్లగొట్టారు. వైసీపీ పాలన లో డబుల్ డోస్ ఇచ్చి 85 లేగ దూడల మరణానికి కారణం అయినట్లు తెలిసింది. వీటిని కప్పిపెట్టి నేడు అసత్యాల చెప్పడాన్ని యాదవ సంక్షేమం తరపున మేము ఖండిస్తున్నాం. యాదవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అసత్య ప్రకటనలు, అసత్య ప్రచారాలు చేస్తున్న మీరు యాదవ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు లెటర్ సాంప్రదాయాన్ని పక్కటన పెట్టి టోకెన్ సిస్టమ్‌తో విచ్చలవిడిగా స్వామి వారి దర్శనాల పేరుతో దోచుకు న్నారు. ఈరోజు కల్లబొల్లి కబుర్లు చెబితే నమ్మే పరిస్థితి లేదు. తిరుమలలో తాళిబొట్ల కుంభకోణం, డాలర్ల కుంభకోణం, ప్లాస్మా టీవీలు, టీడీఆర్ బాండ్లు ఇలా ప్రతి దానిలో దోపిడీకి తెరలేపారు. కరుణాకర్‌రెడ్డిని రెండోసారి టీటీడీ ఛైర్మన్‌గా నియమించాక.. రూ. 1600 కోట్ల సివిల్ వర్క్‌లు మూడునెలల్లో ఇచ్చి దోచుకున్నారు. మంచిగా ఉన్న సత్రాల ను, చౌల్ట్రీలను కూల్చి టెండర్ల పేరుతో దోచుకున్నారు. బంధువులకు పనులు కట్టబెట్టి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు శ్రీవారి ఖజానాను లూటీ చేశారు. ఆ ఆ డబ్బును జగన్‌రె డ్డికి తరలించారు. కరుణాకర్‌రెడ్డి తన బిడ్డలకు ఏ మత సాంప్రదాయం ప్రకారం పెళ్లి చేశారో చెప్పాలి. అసలు హిందూ మతంపై నమ్మకంలేని వ్యక్తిని జగన్‌రెడ్డి టీటీడీ ఛైర్మన్ గా చేశాడు...హిందూ దేవుళ్లపై భక్తి, నమ్మకం లేని కరుణాకర్‌రెడ్డి దొంగ ప్రమాణాలు చేస్తే ఎవరు నమ్ముతారు? గతంలో జగన్‌రెడ్డి తన కేసుల నుంచి బయటపడేందుకు ఢిల్లీ పర్యటనలు చేశాడు. నేడు కేంద్రాన్ని మెప్పించి కోట్లాది రూపాయలు రాష్ట్రానికి తీసుకు వచ్చి అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి నారా లోకేష్‌లు కృషి చేస్తున్నారు. అట్టడుగు వర్గాల సాధికారతే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుంది. ఏడుకొండల స్వామి మొట్టమొదటి దర్శనం కల్పించిన శరభయ్య యాదవ్ విగ్రహాన్ని అలి పిరి వద్ద పెట్టేందుకు టీటీడీ తీర్మానం చేసింది.

అదేవిధంగా వెనుకబడిన వర్గాల కోసం బీసీ, ఎస్సీల భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. కుల వృత్తులు, చేతి వృత్తులను గౌరవించి వారి అభివృద్ధికి ప్రత్యేక నిధులను తమ ప్రభుత్వం కేటాయిస్తుంది. యాదవుల పశు మేతకు సంబంధించిన భూములు అన్యాక్రాంతమయ్యాయి. వాటిని వెనక్కి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నాం. అలజడులు సృష్టించి లబ్ధిపొందాలని వైసీపీ చేస్తున్న కుట్ర లను ప్రజలు తిప్పి కొట్టాలి. ఇటువంటి చర్యలపై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బిగ్‌బాస్ ఎవరో కసిరెడ్డే చెప్పాలి

- మద్యం కుంభకోణంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి
- ముగిసిన సిట్ విచారణ, మూడు గంటలు ప్రశ్నించిన అధికారులు



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో బిగ్ బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డే (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) చెప్పాలని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. మద్యం కుంభకోణం కేసులో సిట్ బృందం శుక్రవారం దాదాపు 3 గంటల పాటు విజయసాయి రెడ్డిని విచారించింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ.. గతంలో జరిగిన రెండు సమా వేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమా వేశాల్లో ఏం చర్చించారని,ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగా రన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 2019 చివరలో హైదరాబాద్ లోని జర్నలిస్టు కాలనీ పరిధిలో ఉన్న తన ఇల్లు, ఆ తర్వాత విజయవాడలోని తన విల్లాలో రెండు సార్లు సమావేశాలు జరిగాయని, ఈ సమావేశాల్లో నూతన మద్యం పాలసీపై చర్చలు జరిగాయని సాయిరెడ్డి తెలిపారు. ఈ సమావేశాల్లో రాజ్ కసిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, సత్య ప్రసాద్, వాసుదేవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తాను పాలుపంచుకున్నామని తెలిపారు. అన్ని ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డి మాత్రమే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమా ధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మరోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో తనకు తెలియదని చెప్పానన్నారు.

## దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- సీఎం చంద్రబాబు కృషివల్లే 59 ఉపకులాలకు సమన్యాయం
- తెదేపా హెచ్చార్డీ సభ్యుడు నేదునూరి వీర్రాజు



ముమ్మిడివరం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషివల్లే ఎస్సీల్లో అన్ని ఉప కులాలకు సమన్యాయం సాధ్యమయిందని టీడీపీ హెచ్చార్డీ విభాగం సభ్యుడు నేదునూరి వీర్రాజు అన్నారు. డాక్టర్ బీఆర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం మురమళ్ళ గ్రామంలో ముమ్మిడివరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ యస్సీసెల్ అధ్యక్షులు చెయ్యేటి శ్రీనుబాబు అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా వచ్చిన నేదునూరి మాట్లాడుతూ దళితుల్లో ఏ వర్గానికీ కూడా అన్యాయం జరగకూడదని జనాభా దామాషా ప్రకారంఎస్సీ రిజర్వేషన్లు సమాన పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మాదిగ సామాజికవర్గం చిరకాల వాంఛ నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి యావత్తు మాదిగ సామాజికవర్గం అండగా నిలవాలని వీర్రాజు పిలుపునిచ్చారు. త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్‌తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనుందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణపై ఆర్డినెన్సు తెచ్చారన్నారు. మొత్తంగా 59 ఉప కులాలకూ సామాజిక న్యాయం చేసిన కూటమి ప్రభుత్వానికి మాల, మాదిగ, రెల్లి సామాజిక వర్గాలు పట్టం కట్టాలన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సత్తాల ప్రసాద్, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వీధి లోవరాజు, బడుగు సాయి, చుట్టుగుళ్ళ అన్నవరం, వీధి నాగభూషణం, చుట్టుగుళ్ళ దాసు, మందపల్లి దొరబాబు, ఉందుర్తి మోహనరావు, లంక వెంకటేశ్వరరావు, పెదపూడి రుక్మిణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు భరోసా



శ్రీకాకుళం (చైతన్యరథం): జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. మస్కట్‌లో నసీం అల్ సలాం కంపెనీ చేత పని లేకుండా, జీతభత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 9 మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటుంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కాగా, పొట్టకూటి కోసం విదేశాలకు వెళ్లిన 9 మంది వలస కూలీలు ఒమన్ రాజధాని మస్కట్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాము మస్కట్‌కి వెల్డింగ్ పనిమీద వచ్చామని, అయితే తాము ఇక్కడకి వచ్చిన తరువాత క్లీనింగ్ చేయమని చెబుతున్నారని, తమ ఏజెంట్లు ఇక్కడ పని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా తమకు కనీసం ఫుడ్ కూడా లేదని వాపోయారు. తాము వచ్చినప్పటి నుంచి ఏజెంట్లకు సమస్యలు చెప్తున్నా పట్టించుకునే నాథుడు లేడని, ఇప్పుడు తామంతా నడిరోడ్డున పడ్డామని, డబ్బులు కట్టాలంటూ మమ్మల్ని బెదిరిస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు.

# అంగన్‌వాడీ టీచర్లకు వర్క్‌కిట్ మెటీరియల్ పంపిణీ

- స్వయంగా అందజేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): అంగన్‌వాడీ టీచర్లకు వర్క్‌కిట్ మెటీరియల్‌ను మంత్రి గుమ్మడి సంధ్యారాణి పంపిణీ చేశారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లకు వర్క్‌కిట్ మెటీరియల్‌ను అందజేశారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి మరియు శారీరక ధృఢతను ప్రోత్సహించేందుకు ఈ చర్య చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "అంగన్‌వాడీ టీచర్లు గ్రామీణ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మెరుగైన సేవలందించగలరు. అందుకే ఈ వర్క్‌కిట్ పరికరాలు వారికి ఉపయోగపడాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. అదే క్రమంలో మంత్రి అంగన్‌వాడీ టీచర్లను ఉద్దేశించి, "ప్రతి ఒక్కరూ తమ విధులను జాగ్రత్తగా, నిబద్ధతతో నిర్వహించాలి. చిన్న విషయాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లె నిద్ర కార్యక్రమం : ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం (చైతన్యరథం): సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకే పల్లెనిద్ర నిర్వహిస్తున్నట్టు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బుధవారం రాత్రి నగరంలోని సీపన్నాయుడుపేట కమ్యూనిటీ హాల్‌లో ఆయన పల్లెనిద్ర చేశారు. అనంతరం గురువారం ఉదయం సీపన్నాయుడుపేట, ఫాజుల్‌బాగ్‌పేట ప్రాంతాల్లోని అన్ని వీధుల్లో పర్యటించి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అన్నివీధుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని, వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలపై దృష్టి సారించి స మస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వీటికి సం బంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేశామని, పనులు త్వరలోనే ప్రాంభిస్తామని తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు...




అమరావతి (చైతన్యరథం): గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులు సిలువయాత్ర కార్యక్రమం చేపట్టారు. విషాద గీతాలు ఆలపిస్తూ పురవీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో క్రైస్తవులు సిలువమార్గం ప్రదర్శన నిర్వహించారు. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడులోని ఆర్సీఎం చర్చి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైలవరంలో వందలాదిగా క్రైస్తవులు శిలువను మోస్తూ సిలువ మార్గ కార్యక్రమాన్ని స్థానిక ఆర్సీఎం చర్చ్ నుంచి నిర్వహించారు. మైలవరం కతోలిక విచారణ పరిధిలోని 16 సంఘాల విశ్వాసులు వందలాది మందితో 20 అడుగుల సిలువను మోస్తూ భక్తి శ్రద్దలతో మైలవరం పురవీదుల్లో ఊరేగింపు నిర్వహించారు.

**బహిరంగ సిలువ మార్గం:** విశాఖలోని ప్రముఖ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పార్వతీపురంలో ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో పవిత్ర శుక్రవారం కార్యక్రమాన్ని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆర్సీఎం చర్చ్ ఆధ్వర్యంలో అశ్వరావుపేట రోడ్డులోని ఎంపీడీవో కార్యాలయం నుంచి ఏలూరు రోడ్‌లోని ఆర్సీఎం చర్చి వరకు బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ పోలవరం, తాళ్లరేవు మండలాలలో క్రైస్తవులు క్రీస్తు సిలువతో ప్రదర్శన చేశారు. కేంద్రపాలిత ప్రాంతం యానాంలో రోమన్ క్యాథలిక్ చర్చిలో సిలువయాత్ర నిర్వహించారు.

**శిలువ మోస్తూ ప్రదర్శన:** కడప జిల్లాలో గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మైదుకూరు సీఎస్ఐ ప్రార్థన మందిరానికి చెందిన భక్తులు ఏసు శిలువను మోస్తూ ప్రదర్శన చేపట్టారు. కమలాపురం సీఎస్ఐ చర్చి పరిధిలో క్రైస్తవులు శిలువ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో క్రైస్తవులు 14 ఘట్టాలకు సంబంధించిన ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

నెల్లూరు జిల్లాలో గుడ్ ఫ్రైడే క్రైస్తవులు నిర్వహించారు. నగరంలోని సుబేదారుపేటలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో బిషప్ ఎండి ప్రకాశం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం సంతపేట వీధుల్లో సిలువ మోసి, గుడ్ ఫ్రైడే విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

కర్నూలులో గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రార్థనా మందిరాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కోల్స్ సెంటీనియల్ చర్చ్ అధ్యక్షుడు ఏడీఏ లింకన్ గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరించారు. అంధకారమైన లోకాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చేందుకు ఏసుక్రీస్తు తన ప్రాణాలను త్యాగం చేసి 3 రోజుల తర్వాత తిరిగి లోకంలోకి వస్తారని తెలిపారు.

# మూతపడ్డ జిందాల్ స్టెయిన్‌లెస్ పరిశ్రమ




విజయనగరం జిల్లా కొత్తవలస మండలం అప్పన్నపాలెం వద్ద జిందాల్ స్టెయిన్‌లెస్ లిమిటెడ్ పరిశ్రమ మరోసారి మూతపడింది. ఉత్పత్తికి మూడి సరుకులు లభ్యం కాకపోవడం, రవాణా తదితర ఇబ్బందుల కారణంగా పరిశ్రమను మూసివేస్తున్నట్లు యాజమాన్యం నోటీసును అతికించింది. ఒడిదుడుకుల కారణంగా ఈ పరిశ్రమ గతేడాది ఇదే సమయంలో మూతపడినప్పటికి అది స్వల్పకాలమే. 2020-2021 మధ్య కాలంలో మాత్రం తీవ్ర సంక్షోభం కారణంగా దాదాపు 11 నెలల పాటు కంపెనీ మూతపడింది. ప్రస్తుతం మరోసారి గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. జిందాల్ యాజమాన్యం పరిశ్రమను అర్ధాంతరంగా మూసివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 500 కుటుంబాలు ఉపాధి పొందుతున్న ఈ ఫ్యాక్టరీ మూతపడితే వందలాది మంది రోడ్డున పడాల్సి వస్తోందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల ఆందోళనతో స్పందించిన యాజమాన్యం కార్మిక సంఘ నేతలతో చర్చలు జరిపింది. ముడిసరుకు ఇబ్బందులతో గత కొద్ది రోజులుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో తప్పని పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు కార్మికులకు తెలియజేశారు. ఒడిశా రాష్ట్రంలోని జాజీపూర్ వద్ద ఉన్న జిందాల్ పరిశ్రమలో ఇక్కడ పనిచేస్తున్న 350 మందిని మూడు నెలల పాటు ఉపాధి కల్పించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇక్కడి పరిస్థితులు చక్కబడిన అనంతరం మళ్లీ ఫ్యాక్టరీ యధావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అయితే అక్కడికి ఉపాధి కోసం వెళ్లే కార్మికులకు వసతి, భోజన సదుపాయాలతో పాటూ పూర్తి భద్రత కల్పించాలని కార్మిక నాయకులు యాజమాన్య ప్రతినిధులకు తెలిపారు. ఇక్కడిస్తున్న వేతనాలు కాకుండా పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు యాజమాన్యం వీటిపై నిర్ణయాలను తెలియజేయాలని ఆ తర్వాత కార్మికుల ఇష్టం మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అంత వరకూ నిరసన కొనసాగిస్తామని కార్మిక నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సోమవారం నాటికి ఏ విషయం తెలియజేస్తామని యాజమాన్యం తరపున ప్రతినిధులు పేర్కొన్నారు.

# పాడేరు ఏజెన్సీ పరిసరాల్లో భారీ వర్షం



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ఏజెన్సీ పరిసరాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. పలు చోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పాడేరు తలారి సింగి ఆర్ అండ్ బి రహదారిపై భారీ వృక్షం నేల కొరిగింది. దీంతో అరకు పాడేరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనదారులు అతి కష్టంగా ప్రయాణం సాగిస్తున్నారు. అలాగే పాడేరు సాయిబాబా గుడి వద్ద నారాయణ అనే వ్యక్తికి చెందిన బైక్‌పై భారీ వృక్షం పడి పూర్తిగా ధ్వంసం అయింది. అదే ప్రాంతంలో 33 కేవీ విద్యుత్ లైన్ స్తంభం రోడ్డుకి అడ్డంగా పడింది. కొంతమేర ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు వాహనాలను మళ్లిస్తున్నారు. మధ్యాహ్నం గంట పాటు భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షానికి చాలాచోట్ల చెట్లు నేలకూలాయి. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రహదారులపై నీరు ప్రవహించింది. దోకులూరు ప్రాంతంలో వడగళ్ల వాన కురిసింది. ఇటీవల కాలంలో కురిసిన వర్షాల్లో ఇదే ఎక్కువ అని స్థానికులు అన్నారు. ఈ వర్షం రైతులకు ఎంతగానో ఉపయోగమని వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు. మరోవైపు రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు పడుతున్నాయి. రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే వాతావరణశాఖ తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లా, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం అంచనా వేసింది. అదే విధంగా శనివారం శ్రీకాకుళం జిల్లా, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులు పడటంతో పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది.

# ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్ : మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు ఇచ్చిన తీర్పుతో లూటీ, దోపిడీలకు అవకాశం లేని జగన్ మళ్ళీ అధికారంపై కన్నేసి, ప్రజల మధ్య మత, కుల, ప్రాంతాల విద్వేషాలు రెచ్చగొడుతున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో రూ.2.62 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తన సొంత అవినీతి పత్రిక, ఛానల్ ద్వారా అసత్యాలను అచ్చుగుద్ది ప్రజలను విడగొట్టాలనే జగన్ వైఖరి వ్యవహార శైలిని బట్టి తెలుస్తుందన్నారు. పాస్టర్ ప్రవీణ్ యాక్సిడెంట్ మరణాన్ని మత విద్వేషంగా మలిచి క్రైస్తవుల్లో అలజడి సృష్టించాలనుకున్నాడని చెప్పారు. వక్ఫ్ బిల్‌పై రాజ్యసభలో ఓటేసి బయట విమర్శించి డబల్ స్టాండింగ్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారు. పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయిన తర్వాత విప్ జారీచేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. నాస్తికుడై దేవుడిని నమ్మని కరుణాకర రెడ్డిని, పవిత్రమైన టీటీడీ చైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన తప్పు అని అన్నారు. టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన కరుణాకర్ రెడ్డి ఏ సాంప్రదాయంతో పిల్లల పెళ్లిళ్లు చేశారో అందరూ చూశారన్నారు. డిక్లరేషన్ ఇమ్మంటే ఇదేమి హిందూయిజం అంటూ దర్శనానికి పోనని చెప్పిన జగన్‌కు నేడు టీటీడీ గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉందన్నారు. జగన్ హయాంలో టీటీడీలో జరిగిన అవినీతి అంతా కాదన్నారు. గోశాలకు సంబంధించి దాణా, కల్తీ నెయ్యి తదితర విషయాల్లో కోట్లాది రూపాయలను దారి మళ్లించి అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ వికృత చేష్టలను రాష్ట్రంలో ఎప్పుడూ లేని ఫలితాన్ని శ్రీవారు వైసీపీకి ఇచ్చారన్నారు. ఈడి జగన్ అక్రమ ఆస్తులు 800 కోట్ల రూపాయల విలువైన షేర్లు సీజ్ చేసిందన్నారు. దేశంలో ఉన్న ప్రసిద్ధ విచారణ సంస్థలన్నీ జగన్‌ను వేలెత్తి చూపుతున్నాయి. ఇప్పటికైనా తప్పులు తెలుసుకొని జగన్ రాజకీయాల నుంచి తప్పుకోవాలన్నారు. ప్రజలు కూడా జగన్ మాయమాటలు, కల్లబొల్లి మాటలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి రామానాయుడు కోరారు.

# గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే సత్యానందరావు

**•వాడపాలెం గ్రామంలో వాటర్ ట్యాంక్, మేనేజ్మెంట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు, ఎంపీ హరీష్**



కొత్తపేట (చైతన్యరథం): మండలం వాడపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పార్లమెంట్ సభ్యులు గంటి హరీశ్ మాధుర్‌లు ప్రారంభించారు. గ్రామ ప్రజలకు త్రాగు నీటి సరఫరా కోసం ఇంటింటికి త్రాగునీటి పథకం ద్వారా 89.80 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. అలాగే 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ఘన ద్రవ్య వ్యర్థ పదార్థముల నిర్వహణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ... గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కొన్ని అభివృద్ధి పనులు నిర్మాణం పూర్తి కానున్నాయని త్వరలోనే వాటిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ హరీష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్యానందరావు కోరిక మేరకే నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నానని అభివృద్ధి కోసం కృషి చేయడంలో ఎమ్మెల్యేకు తోడుగా ఉంటానని చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావు, ఎంపీ హరీష్‌లకు గ్రామస్తులు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. అలాగే ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికై ఢిల్లీలో అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ త్సామా ఆదినారాయణ మూర్తి (బాబు)ను ఎమ్మెల్యే, ఎంపీ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ ఆధ్వర్యంలో టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం



మండపేట (చైతన్యరథం): పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం అన్ని నియోజకవర్గ, పార్లమెంట్ సంస్థాగత ఎన్నికలను మే 15వ తేదీ నాటికి పూర్తి చెయ్యాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. అందులో భాగంగానే 30 మంది ఓటర్లకు ఒకరు చొప్పున వేస్తున్న కుటుంబ సాధికార సారధులను ప్రతీ గ్రామం మరియు వార్డుల్లో ఈనెల 20వ తేదీ లోపు పూర్తిచెయ్యాలన్నారు. అదే విధంగా 22వ తేదీ లోపు బూత్, గ్రామకమిటీలు, 30వ తేదీ లోపు క్లస్టర్, యూనిట్, మండల/పట్టణ కమిటీలు, అనుబంధ కమిటీలు, మే 7వ తేదీ లోపు నియోజకవర్గ అనుబంధ కమిటీలు, మే 15వ తేదీ లోపు పార్లమెంట్ కమిటీలు, అనుబంధ కమిటీలు పూర్తి చెయ్యాలన్నారు. ఎవరైనా సరే పాత కమిటీలలో సరిగా పనిచెయ్యని వారు ఉంటే వారిని తొలగించి కొత్తగా వేసే కమిటీలలో పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. అదేవిధంగా దేవస్థాన కమిటీలు చాలా వరకు పూర్తి అయినవని, కొన్ని గ్రామాలలో మిగిలిన ఇంకనూ పూర్తికాలేదని ఆ కమిటీలను కూడా వెంటనే పూర్తి చెయ్యాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఈ నెల 20వ తేదీన నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా మండపేట పట్టణంలో స్థానిక సూర్య కన్వెన్షన్ నందు బ్లడ్ బ్యాంక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం : రఘురామ

తుని (చైతన్యరథం): నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. కాళ్ళ మండలం ఏలూరుపాడులో సుమారు రూ.14లక్షలతో నిర్మించిన మైక్రో ఫిల్టర్స్, హై స్కూల్‌లో వాలీబాల్, షటిల్ కోర్టులను గ్రామ సర్పంచ్ భూపతిరాజు జగ్గరాజుతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. గ్రామానికి చెందిన రైతు నాయకులు మంతెన రవివర్మ తన తండ్రి సూర్యనారాయణరాజు పేరిట ఉండి నియోజకవర్గ ఇన్‌స్ట్రక్చర్ ఫండ్‌కు లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యేకి అందజేశారు. అనంతరం గ్రామస్తులు రఘురామకృష్ణరాజును సత్కరించారు. టీడీపీ గ్రామాధ్యక్షుడు మంతెన ఆంజనేయరాజు, వక్కపట్ల హరిబాబు, ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు, సెక్యూరిటీ వాసు, మంతెన రవివర్మ తదితరులు పాల్గొన్నారు. పాలకోడేరు మండలం పెన్నాడలో మంచినీటి చెరువును పరిశీలించి ఆయన మాట్లాడారు.

# వారిది అరాచకం... మాది జనరంజకం

**•టీడీపీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వెల్లడి**



కాకినాడ (చైతన్యరథం): గత ఐదేళ్లలో వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అరాచక పాలన సాగించగా తమ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు జనరంజక పాలన అందిస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. అరాచక వైసీపీ హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన ప్రజల మధ్య చిచ్చురేపి కాలం గడపాలని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కుట్రలు చేస్తున్నారని వనమాడి మండిపడ్డారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వనమాడి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం విమర్శలకు తావులేకుండా జనరంజకంగా పరిపాలన అందిస్తోందని అయినా వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు. గోవుల మరణాలతో కాదని అభివృద్ధి పైన రాజకీయం చేయాలని వనమాడి వైసీపీ నాయకులకు హితవు పలికారు. భూమన కరుణాకరరెడ్డి గతంలో టీటీడీ చైర్మన్గా ఉన్నప్పుడు ఆవు నేతికి బదులు కల్తీ నెయ్యి, నాసిరకం బెల్లం, బియ్యం వంటి వస్తువులకును అధిక ధరలకు కొనుగోలు చేయడమే కాక గోవులకు వేసే దాణాలో కూడా కల్తీ చేసి అక్రమాలు చేశారన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా పార్టీ పరంగా ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తోందని చెప్పారు. తిరుమలలో గోవుల సహజ మరణాలను భూతద్దంలో చూపిస్తూ వైసీపీ రాజకీయం చేస్తోందని, గత ప్రభుత్వంలో ఎన్నో అరాచక కార్యక్రమాలు నిర్వహిస్తే ఒక్కనాడు మాట్లాడలేదన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించిన డాక్టర్ సుధాకర్ మాస్కు అడిగితే పిచ్చోడిని చేసి చనిపోయేలా చేశారని అలాగే డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటనలు వైసీపీ ప్రభుత్వంలో ఉన్నాయన్నారు. టీడీపీ గోవులతో రాజకీయం చేయవద్దని ప్రభుత్వ అభివృద్ధిపై ఛాలెంజ్ చేయాలంటూ వనమాడి వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక శక్తి జగన్ రూపంలో ఉంది




కాకినాడ (చైతన్యరథం): రాష్ట్రంలో అన్ని మతాలు శాంతి పరస్పర స్నేహ పూర్వకంగా ఉన్నాయని కానీ జగన్ రూపంలోని అరాచకశక్తి వివాదాలు, విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్ అన్నారు. అరాచక జగన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాజేష్ సూచించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ సోదరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఒకేసారి 30 కోట్ల రూపాయలు విడుదల చేసి 8427 మంది పాస్టర్లకు 35 కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిన సందర్భంగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సరిపెల్ల రాజేష్ ప్రసంగించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పాస్టర్లకు ఏడు నెలల గౌరవ వేతనం అందించి వారిలో ఆనందాన్ని పెంపొందించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ, జగన్ నేతృత్వంలో టీటీడీ గోశాలలో గోవుల మృతి, వక్ఫ్ బోర్డు, పాస్టర్ ప్రవీణ్ పాస్టర్ ప్రవీణ్ మృతి గురించి అవాస్తవాలను మాట్లాడి ఈ మూడు మతాలకు చెందిన సోదరుల మధ్య వివాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. రాష్ట్రంలో మత కల్లోలాలు సృష్టించేందుకు వైసీపీ ఎన్నో అక్రమాలు, అరాచకాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం వాటిని సమర్థవంతంగా అనేక రకాలుగా ఎదుర్కొని అడ్డుకట్ట వేసిందన్నారు. ఇక నుండి ప్రజలే వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండి ఎదురు నిలవాలని సూచించారు. వర్గీకరణ విషయంపై రాజేష్ స్పందిస్తూ వర్గీకరణ అనేది టీడీపీ ఎన్నికల హామీలో భాగమని అది నచ్చిన వారు ఓటేశారన్నారు. అయితే మాలలకు ఇచ్చిన ఒక శాతం రిజర్వేషన్ సరిపోదని దాని పెంచాలని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, బిజెపి నేతలకు లకు చెబుతామని సూచించారు. కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని మతాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ వచ్చే నెల రెండో తేదీన అమరావతి పునః ప్రారంభ పనులకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని రాష్ట్రంలో పెట్టుబడులు ప్రోత్సహించి విద్యార్థులకు విద్య, ఉద్యోగాలు అవకాశాలు పెరుగుతాయన్నారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం మాట్లాడుతూ పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేయడంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కృషి చాలా ఉందని చెప్పారు.

# సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): గ్రామాల్లోని అంతర్గత రహదారులన్నీ సీసీ రోడ్లు గా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు మండలం పొణుకుమాడు గ్రామంలో రూ. 75 లక్షలతో సీసీరోడ్లు, పెద్ద ఆవుటపల్లిలో రూ. 80లక్షలతో నూతనంగా నిర్మించిన 4 సిసి రోడ్లను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి దూరమైన రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఈ 10 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సంగతి గుర్తు చేశారు. నిధుల కొరతతో అల్లాడుతున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టి రాజధాని నిర్మాణంతోపాటు పారిశ్రామిక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు యార్లగడ్డ వివరించారు. గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలు ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని మల్లవల్లి పారిశ్రామిక వాడలో పూర్తిస్థాయి పరిశ్రమలు ఏర్పాటు అయితే సుమారు 30 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ఆయన చెప్పారు. మల్లవల్లి పారిశ్రామిక వాడను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని పెద్దావుటపల్లి గ్రామంలోని జోసఫ్ తంబి ఆలయానికి చేరుకున్న వెంకట్రావ్ తంబీ సమాధిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

# ఫలించిన పెమ్మసాని కృషి... 534 పోస్టులకు ఆదేశాలు జారీ

**పెమ్మసాని వినతులకు స్పందించిన కేంద్ర ఆర్థిక శాఖ**

**ఎయిమ్స్ హాస్పిటల్‌కు పోస్టులను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం**



గుంటూరు (చైతన్యరథం): మంగళగిరిలోని ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్) హాస్పిటల్ అభివృద్ధికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన కృషి ఫలించింది. హాస్పిటల్ సామర్థ్యానికి తగ్గట్లుగా ఉద్యోగులు వైద్యులు అందుబాటులో ఉంటే కచ్చితంగా ఉన్నత స్థాయి సేవలు అందించగలుగుతామనే ప్రయత్నంలో భాగంగా పెమ్మసాని చేసిన ప్రయత్నం సాకారం అయింది. ఈ క్రమంలో 960 పడకల ఆసుపత్రికి గాను అదనంగా 534 ప్రధాన ఉద్యోగాలను శాశ్వత ప్రాతిపదికన తీసుకోవాలని సూచిస్తూ కేంద్ర ఆర్థిక మరియు వ్యయాల శాఖ ఆదేశాలను గురువారం జారీ చేసింది. కాగా పీ.ఎం.ఎస్. వై - 4 (ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకం) పథకం కింద ఆ పోస్టులను ఏర్పాటు చేయడానికి కేంద్ర ఆరోగ్య, సంక్షేమ శాఖ ఆమోదం తెలిపింది. వివరాల్లోకి వెళితే.. గడచిన ఫిబ్రవరి 28న ఎయిమ్స్ హాస్పిటల్‌లో సమస్యలు, ఇబ్బందులు తదితరాలపై అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ క్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శాంతా సింగ్ సిబ్బంది, వైద్యుల కొరత అంశాన్ని పెమ్మసాని దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపాదనలపై సంబంధిత ఢిల్లీ కార్యాలయంలో సంప్రదించి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల నియామక పెండింగ్ అంశాన్ని పెమ్మసాని చొరవ తీసుకొని ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో గడిచిన ఏప్రిల్ 2వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి సమస్యను వివరించారు. ఈ క్రమంలో ఆమె కూడా సానుకూలంగా స్పందించారు. అనంతరం ఫైళ్లలో కదలిక తీసుకురావడంతో 960 పడకల సామర్థ్యం ఉన్న హాస్పిటల్‌కు 534 ఉద్యోగాలను మంజూరు చేశారు.

# వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది : ఎంపి కేశినేని శివనాథ్

- **విజయవాడలో ఆర్.ఎస్ బ్రదర్స్ నూతన షో రూమ్ ప్రారంభం**
- **హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా**



విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారస్తులు ధైర్యంగా తమ వ్యాపారాలు విస్తరిస్తున్నారు.నూతనంగా ప్రారంభిస్తున్నారు. వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బీసెంట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఎస్.బ్రదర్స్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, యువనాయకుడు బొండా సిద్ధార్థ కూడా పాల్గొన్నారు. ముందుగా ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా జ్యోతి ప్రజ్వలన చేసి ఆర్.ఎస్.బ్రదర్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంరద్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందువుంటుందన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. వారు ట్యాక్స్ కట్టడంతో పాటు, ఎంతో మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందున్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... తన నియోజకవర్గంలో ఇలాంటి పెద్ద పెద్ద షో రూమ్‌లు రావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి మరెన్నో రావాలని ఆకాంక్షించారు. వీటి ద్వారా ఎంతో మందికి జీవనోపాధి లభించి ప్రజల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు.



# పేద విద్యార్థులకు అండగా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు : మాజీమంత్రి దేవినేని



మైలవరం (చైతన్యరథం): ఇంటర్‌లో మంత్రి నారా లోకేష్ సంస్కరణల వల్లే ఉత్తమ ఫలితాలొచ్చాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. మైలవరం మండలం వెదురుబీడెం విద్యార్థిని భూక్యా హరిణి వారి తల్లిదండ్రులను గొల్లపూడి కార్యాలయంలో దేవినేని ఉమా దుశ్శాలువాలో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మాట్లాడుతూ, పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు గుర్తు చేసారు. జూనియర్ కాలేజీల విషయానికి వస్తే వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారని ఆరోపించారు. మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. టెక్ట్స్, నోట్ పుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించారని తెలిపారు. ప్రిన్సిపల్స్‌కు ప్రమోషన్లు ఇచ్చారన్నారు. ఇంకా చేయాల్సినవి ఉన్నాయని, విద్యాశాఖలో జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి అనంతరం లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై కూటమి ప్రభుత్వం దృషి పెడతున్నట్లు వివరించారు. హైస్కూల్ ప్లస్‌లో బైపీసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ 978/1000 వచ్చిన హరిణిని వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అత్యధిక మార్కులు సాధించడానికి ఉపాధ్యాయులు చాలా మద్దతు ఇచ్చారు. పుస్తకాలు కూడా అందించారు. మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సన్మానం పొందుతానని కలలో కూడా ఊహించలేదని హరిణి దేవినేని ఉమాతో అన్నారు. గైనకాలజిస్ట్ కావాలనేది తన లక్ష్యమని ఆమె తెలిపారు.

# జగన్‌రెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలి

**●రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయక్**



అమరావతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కులాల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారు నాయక్ అన్నారు. వైసీపీని రాష్ట్ర ప్రజలు ఛీకొట్టడంతో జగన్‌రెడ్డి తన ఉనికిని చాటుకోవడానికి రాష్ట్రంలో కుల రాజకీయాలకు తెరతీశారన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫాస్టర్ ప్రవీణ్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి క్రిస్టియన్‌లను రెచ్చగొట్టేలా ప్రయత్నించారన్నారు. తిరుమలలో గోవులు చనిపోయాయంటూ మరో కుట్రకు జగన్మోహన్ రెడ్డి తెరతీశారన్నారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద వైఖరి అవలంబించి తిరిగి ముస్లింలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడికత్తి, బాబాయి హత్య, గులకరాయి దాడి వంటి జగన్ డ్రామాలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి పార్టీ అధికారం కోల్పోవడంతో పిచ్చెక్కి మతి భ్రమించి వెర్రివేషాలు వేస్తున్నారని దుయ్యబట్టారు. రౌడీలు, గుండాలకు స్థావరంగా వైసీపీ మారిపోయిందని ఎద్దేవా చేశారు. బూతులు, శవ రాజకీయాలు జగన్ పార్టీకి పేటెంట్ హక్కుగా మారాయని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో వైసీపీ నాయకులు కుట్రలు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డి పార్టీ త్వరలో భూస్థాపితం అవుతుందన్నారు.

# రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి : రఘురామ



గుంటూరు (చైతన్యరథం): దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని శాసనసభఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఆకాంక్షించారు. గుంటూరులోని లాంలో ఓ స్థిరాస్థి సంస్థ నూతన వెంచర్లో రతన్ టాటా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని.. గొప్ప మానవతావాది అన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని తెలిపారు. దేశానికి, ప్రజలకు రతన్టాటా చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాసినట్లు రఘురామ గుర్తుచేశారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. ఎక్కడైనా వెంచర్లలో దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహం పెట్టిన యాజమాన్యాన్ని రఘురామ అభినందించారు.

# కావలి అభివృద్ధే నా ధ్యేయం

**- ప్రతి సమస్యకూ త్వరలో పరిష్కారం ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమంలో దగుమాటి వెల్లడి**

కావలి, (చైతన్యరథం): కావలి అభివృద్ధే తన ధ్యేయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడించారు. శుక్రవారం కావలి పట్టణంలోని 39వ వార్డులో ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఇంటింటికీ వెళ్లి వార్డులోని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ప్రతి సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్య మీది, పరిష్కారం నాది అనే నినాదంతో కావలి పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటిస్తూ ఉన్నానని తెలిపారు. 39వ వార్డు ఎక్స్ టెన్షన్ ఏరియాలో ఉందని, అనేక సమస్యలు పేరుకొని పోయి ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యం ఇక్కడ పుష్కలంగా కనిపిస్తోందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వ పాలకులు విఫలమయ్యారన్నారు. ఇక్కడ ఎక్కువగా విద్యుత్ సమస్యలు కనిపిస్తున్నాయని, రెండు నెలల్లో లో ఓల్టేజ్, ఇతర విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. అవసరం అయిన చోట ట్రాన్స్ఫార్మర్లు, కొత్త లైన్లు వేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అస్తవ్యస్తమైన లేఔట్ల వల్ల డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా మారిందని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. ఈ ఏడాది చివరిలోపు 39వ వార్డులో సిమెంట్ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యానికి చరమగీతం పాడుతామని తెలిపారు. కావలిలో రామరాజ్యాన్ని నడిపిస్తామన్నారు. సామాన్య, పేద ప్రజలు జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, టిడిపి కావాలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు





# గెలుపుతో ఒదగాలి... ఓటమితో ఎదగాలి

**◆కావలి ఎమ్మెల్యే దగుమాటి పిలుపు**

**సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా షటిల్ టోర్నమెంటు నిర్వహణ**

కావలి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా కావలి పట్టణంలోని జవహార్ భారతి కాలేజీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంటును కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. క్రీడాలను ప్రారంభించిన ఆయన సరదాగా కాసేపు షటిల్ ఆడారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గెలిచినప్పుడు ఒదిగి ఉండాలని, ఓడినప్పుడు కృంగిపోకుండా తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని క్రీడాకారులకు తెలిపారు.



# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**◆ పైపు లైన్ నిర్మాణానికి భూమి పూజ, ◆ పాల్గొన్న టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

గాలివీడు, (చైతన్యరథ,): రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం, గాలివీడు మండలం, వడ్లపల్లి కస్పా, నూలివీడు గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించబోయే పైపులైన్ నిర్మాణానికి టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి మోటార్లు బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. నూలివీడు గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకొని దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామంలో తాగునీటి పైపుల నిర్మాణానికి నేడు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. రానున్న రోజులలో ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేయడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టండి

**◆ టీడీపీ శ్రేణులకు గూటూరు మురళీ పిలుపు**

ఏఎస్ పేట, (చైతన్యరథం): గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు వాకిచర్ల వీర ప్రతాప్ (బాబు ) కాలికి ఇటీవల శస్త్రచికిత్స జరగడంతో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళీ కన్నబాబు ఆయన నివాసంకు వెళ్లి పరామర్శించారు. అనంతరం మండలం లోని పలు విషయాల పట్ల పిచ్చాపాటిగా చర్చించారు. కన్నబాబు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని ప్రతిపక్ష వైస్సార్సీపీ అబద్ధపు ఆరోపణలను తిప్పికొట్టాలని, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కొరకు అందరు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు ఎల్లపుడు తోడుగా ఉంటానని కన్నబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు డాక్టర్ ఖాజామియా, షేక్ ఆఫ్జల్, మాజీ ఎంపీటీసీ షేక్ ఖాదర్ బాషా, షేక్ యస్ దాని, నీలం గోవిందయ్య, షేక్ రఫీ, సయ్యద్ అస్మాత్, నలిశెట్టి శ్రీను, చదలవాడ కిషోర్, వాకిచర్ల మస్తానయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# కలిసుంటాం... అభివృద్ధి సాధిస్తాం : మంత్రి టీజీ భరత్

అనంతపురము, (చైతన్యరథం): జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన కూటమి నేతల సమావేశం ఆనంతపురములోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి భరత్‌తోపాటు అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెనకటేశ్వర ప్రసాద్, గుమ్మనూరు జయరాం, జేసీ అస్మిత్ రెడ్డి, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణిశ్రీ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జి శ్రీధర్ చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు టిసి వరుణ్, బిజేపి జిల్లా పార్టీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్‌లు హాజయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ టిజి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఇలాగే రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తుందని, ఎవరెన్ని కుటిల ప్రయత్నాలు చేసినా సాగవని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో తమ మైత్రి బంధం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంక్షిస్తుందన్నారు. జిల్లాలో కూడా కూటమి నేతలు ఎక్కడ అపోహాలకు తావివ్వకుండా ఉండాలని, కలిసి మెలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యేలు గాని జిల్లా పార్టీ అధ్యక్షుడిని సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. అనంతం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ తెలిపిన తేదీల కల్లా కుటుంబ సాధికర సారధులు, గ్రామ/వార్డు కమిటీలు, మండల, పట్టణ కమిటీలు పూర్తి చేయాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ కుటుంబ సాధికార సారధులు ఏప్రిల్ 23 వ తేదీకల్లా పూర్తి చేయాలని ఎమ్మెల్యేలను కోరారు. తరువాత గ్రామ/వార్డు కమిటీలు వేసుకొని, మళ్ళీ మండల కమిటీలు, నియోజవర్గ స్థాయి కమిటీలు పూర్తి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యేలు రేషన్ పంపిణీ వ్యవస్థలో జరుగుతున్న లోపాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి దృష్టికి తెచ్చారు, ఆయన కలెక్టర్‌తో మాట్లాడి వారంలోపుగా సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం గెస్ట్‌హౌస్‌కు వచ్చిన ప్రజలతో ఇంచార్జ్ మంత్రి భరత్ ఫిర్యాదుల తీసుకున్నారు, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని వచ్చిన వారికి హామీనిచ్చారు.



# శరవేగంగా అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాల పనులు

**- పరిశీలించిన మాలేపాటి సోదరులు**

దగదర్తి, (చైతన్యరథం): మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో దగదర్తి మండలం, దగదర్తి గ్రామ వెలిపోడు సెంటర్ వద్ద ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహ ఏర్పాటు పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు శుక్రవారం పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేలా తగు సూచనలు సలహాలు ఇచ్చారు. విగ్రహాల రూపురేఖలు ఆకర్షణీయంగా ఉండాలన్నారు. వీరితోపాటు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కరెంటు కష్టాలకు చరమగీతం

### ఉప్పొంగిన ఉత్సాహంతో మంత్రులు ఎమ్మెల్యేల సమక్షంలో ప్రారంభోత్సవాలు, భూమి పూజలు శంకుస్థాపనలు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో అన్నదాతలు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు అతి తక్కువ కాలంలో సబ్ స్టేషన్ నిర్మించి చెక్ పెట్టారు. ఎంఎస్‌రాజు ఎమ్మెల్యే అయిన అతి తక్కువ సమయంలోనే రైతుల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు సబ్ స్టేషన్లు నిర్మించి అన్నదాతల అభినందనలు చూరగొన్నారు. ఆగళి మండలం, ఇనుగలూరు గ్రామంలో నిర్మించిన 33/11 కెవిఏ సబ్ స్టేషన్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎస్.సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారధి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు ప్రారంభించారు. ఏళ్ల తరబడి నెలకొన్న విద్యుత్ కొరత సమస్యలను అతి తక్కువ కాలంలోనే పరిష్కరించడం పట్ల ఎమ్మెల్యే పనితీరుపై అన్నదాతలు ప్రశంసల జల్లు కురిపించారు. సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేకు, మంత్రులు, ఎంపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.









# రంగనపల్లి సబ్ స్టేషన్‌కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం, రోళ్ల మండలం, రంగనపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు చొరవతో త్వరలోనే ప్రారంభం కానున్న రంగనపల్లి సబ్ స్టేషన్‌కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇతర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎస్ సవితమ్మ, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి సమక్షంలో శంకుస్థాపన జరిగింది. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజనప్ప తదితరులు పాల్గొని భూమి పూజ నిర్వహించారు. త్వరితగతిన సబ్ స్టేషన్ ను పూర్తిచేయాలని మంత్రులు సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏళ్ల తరబడి రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడం కోసం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తీసుకున్న ప్రత్యేక చొరవ, బాధ్యతను మంత్రులు అభినందించారు. పండుగ వాతావరణంలో సబ్ స్టేషన్ భూమిపూజ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం

### శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

వెలుగోడు, (చైతన్యరథం): రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం అని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రేగడగూడూరు గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రబీలో పండించిన జొన్నలకు సరైన మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రహించి సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. జిల్లాకు చెందిన మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా శాసన సభ్యులతో కలిసి తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడును కలిశారు. జొన్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పెంచాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించి తగిన ఆదేశాలు జారీ చేశారు. క్వింటాళ్లకు రూ.3,371/- పెంచి కొనుగోలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తెలిపారు. రైతుల ఇక్కట్లను గుర్తించి తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చం నాయుడుకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### టీటీడీ గోసంరక్షణశాలలో

# వైసీపీ హయాంలో లెక్కలేనన్ని ఘోరాలు

### శ్రీసత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప

పుట్టపర్తి, (చైతన్యవైసీపీ ప్రభుత్వ హ యాంలో టీటీడీ గోసంరక్షణశాలల్లో జరిగిన ఘోరాలు అన్నీఇన్నీ కావని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప అన్నారు. చనిపోయిన ఆవులు, దూడలను నిర్దాక్షణంగా చెత్తబుట్టల్లో పారేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలాచోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ ఎత్తున అవినీతి చేసి బొక్కి తిన్నారని ఆరోపించారు. గోవులకు నాసిరకం దాణాతో పాటు కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను బలి తీసుకున్నారని పేర్కొన్నారు. గోవులు మరణించిన లెక్కలు బయటకు రాకుండా తొక్కి పెట్టారన్నారు. ఈ అరాచకాలకు అప్పటి గోశాల డైరెక్టర్ హరినాథెడ్డినే బాధ్యుడని పేర్కొన్నారు. తన అక్రమాలు ఎక్కడ బయటపడుతాయోనన్న ఉద్దేశంతో విజిలెన్సు అధికారులను గోశాలలోకి రాకుండా ఇష్టానుసారం వ్యవహరించాడని తెలిపారు. గత ప్రభుత్వం హయంలో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఆరోగ్యకరమైన ఆవులు సైతం, వసతులు లేమితో, సిబ్బంది నిర్లక్ష్యంతో, చికిత్స అందక ఎన్నోమూగజీవాలు మృత్యువాతపడ్డాయని చెప్పారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ ఏకైక ఎజెండా తిరుమల పవిత్రతను నాశనం చేయడం, హిందువుల మనోభావాలు దెబ్బతీసి సైకో ఆనందం పొందటమేనని తెలిపారు. సామాన్య భక్తులకు దేవుడి దర్శనభాగ్యం కలగనీయకుండా చేసి బ్రోకర్లతో కలిసి దోచు కున్నారని వడ్డే అంజనప్ప దుయ్యబట్టారు.



# మంత్రుల సమక్షంలో మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



మడకశిర, (చైతన్యరథం): మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయాన్ని పలువురు మంత్రుల చేతులమీదుగా ఘనంగా ప్రారంభమయింది. కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్య ప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ వెల్ఫేర్, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు.



# సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో పరస్పర సహకారం

## - ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ ఫోన్ చర్చలు

న్యూఢిల్లీ: సాంకేతికత, నవకల్పన రంగాల్లో కలిసి పనిచేసే విషయమై అమెరికా ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎలాన్ మస్క్‌తో ప్రధాని నరేంద్రమోదీ చర్చించారు. టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ(డోజ్) విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్రమోదీ ఫోన్లో చర్చలు జరిపారు. ఈవిషయాన్ని మోదీ 'ఎక్స్'వేదికగా వెల్లడించారు. టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఈ ఏడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉందని ఎక్స్‌లో మోదీ పోస్ట్ చేశారు.





ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్ లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్లోకి అడుగు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ,టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా ఉద్యోగ నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక సంస్థ ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు, మన దేశంలో స్టార్ లింక్ శాటిలైట్‌ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిత్తల్‌కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్ లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల సమావేశమయ్యారు. స్టార్ లింక్‌కు ప్రస్తుతమున్న భాగస్వామ్యాలు, భారత్‌లో భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికపై చర్చలు జరిపారు.

# అనవసర వ్యాఖ్యలు వద్దు..

- ముందు మీ దేశంలో మైనారిటీల హక్కులను కాపాడండి
- బంగ్లాదేశ్‌కు భారత్ కౌంటర్

న్యూఢిల్లీ: పార్లమెంటు ఇటీవల ఆమోదించిన వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న హింసాత్మక ఆందోళనలపై బంగ్లాదేశ్ చేసిన వ్యాఖ్యలను భారతదేశం గట్టిగా తిప్పికొట్టింది. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ మధ్య పశ్చిమ బెంగాల్‌లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు దారితీసింది. దీనిపై బంగ్లాదేశ్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రణధీర్ జైస్వాల్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి బంగ్లాదేశ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న వేధింపులపై భారతదేశం వ్యక్తం చేస్తున్న ఆందోళనలకు కప్పిపుచ్చేందుకు ఆ దేశం కుటిల



యత్నాలు చేస్తోందన్నారు. అనవసరమైన వ్యాఖ్యలు చేయడం మాని బంగ్లాదేశ్ తమ దేశంలో సొంత మైనారిటీల హక్కులను కాపాడుకోవడంపై దృష్టి పెట్టడం మంచిదని జైస్వాల్ హితవు పలికారు.

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి ముహమ్మద్ యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఇస్లాం ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, బెంగాల్‌లో జరిగిన హింసలో ముగ్గురు ముస్లిం సోదరులు ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టం కలిగించేలా దాడులు జరగడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ సంఘటనలో బంగ్లాదేశ్‌ను ఇరికించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇండియాలో మైనారిటీలుగా ముస్లిం ప్రజలను రక్షించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన భారత ప్రభుత్వాన్ని, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరారు.

వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ క్రమంలోనే ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పుపెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసం చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు.

దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టాన్ని బెంగాల్లో అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని, వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# పంజాబ్ ఉగ్రవాది అమెరికాలో అరెస్ట్

న్యూఢిల్లీ: పంజాబ్‌కు చెందిన కరడుగట్టిన ఉగ్రవాది ఒకరిని అమెరికా పోలీసులు అరెస్ట్ చేశారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న హ్యాపీ పాసియాను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. గత ఏడు నెలల్లో పంజాబ్లో మొత్తం 16 గ్రనేడ్ దాడులు జరిగాయి. వీటిల్లో 14 ఘటనల్లో పాసియా హస్తం ఉంది. ముఖ్యంగా పోలీస్ పోస్టులు, ప్రార్థనా మందిరాలు, పేరున్న వ్యక్తుల ఇళ్లపై, ఇటీవల బీజేపీ నేత మనోరంజన్ కాలియా నివాసం పైనా గ్రనేడ్ దాడులు జరిగాయి. వీటిని దర్యాప్తు చేయగా హ్యాపీ పాసియా పేరు బయటకు వచ్చింది. ఈ ఏడాది ప్రారంభంలో బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ ఉగ్ర సంస్థకు చెందిన నలుగురిపై ఎన్ఐఏ అధికారులు కేసులు పెట్టారు. ఈ జాబితాలో పాసియా పేరుతోపాటు.. పాకిస్థాన్‌కు చెందిన హర్వీందర్ సింగ్ సంధు అలియాస్ రిండా పేరు కూడా ఉంది. ఈ దాడులకు రిండా, హ్యాపీ పాసియా





పథక రచన చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ దాడులు చేసేందుకు కోసం రోహన్ మిషా, విశాల్ మిషాలను నియమించుకున్నారు. వారే దాడులునిర్వహించారు. గత ఏడాగి ఛండీగఢ్‌లో జరిగిన గ్రనేడ్ దాడికి సంబంధించి ఆ ఏడాది జనవరి 22న యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మొత్తం 16 చోట్ల ఎన్ఐఏ నిర్వహించిన సోదాల్లో పాసియా పేరు ప్రముఖంగా బయటకు వచ్చింది. మాజీ పోలీస్ అధికారి జేఎస్ చాహల్ ఇంటిపై దాడి కేసుకు సంబంధించి ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం పాసియా పేరిట నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ దాడికి పాసియానే పేలుడు పదార్థాలు, ఆయుధాలు, నిధులను సమకూర్చినట్లు పేర్కొంది.

# 2026లో కూడా అధికారం మాదే

## - తమిళనాడు సీఎం స్టాలిన్ ఉద్ఘాటన

చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో బీజేపీకి చోటు లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడులో 2026లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం స్టాలిన్ స్పందించారు. ఢిల్లీ పరిపాలనకు లొంగని ప్రత్యేకత తమిళనాడుకు ఉందని.. భాషా వివాదం నేపథ్యంలో ఇప్పటికే ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఇక్కడ కుదరదని వ్యాఖ్యానించారు. 2026 ఎన్నికల్లో కూడా తమ పార్టీనే అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడుకు నీట్ నుంచి మినహాయింపు ఇస్తామని.. త్రిభాషా సూత్రాన్ని అమలు చేయబోమని అమిత్ షా హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. డీలిమిటేషన్‌తో లోక్‌సభ సీట్లను తగ్గించబోమని అమిత్‌షా హామీ ఇస్తారా అని నిలదీశారు. ఇటీవల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తమిళనాడు ప్రజలను కించపరిచేలా మాట్లాడారని.. అమిత్ షా సైతం అదే విధమైన వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారమే కేంద్రం, రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని.. ఎవరూ ఎవరికి లొంగి ఉండాల్సిన



పరిస్థితి లేదని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ స్పష్టంగానే చెప్పారని స్టాలిన్ పునరుద్ఘాటించారు. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో కలిసి బీజేపీ పోటీ చేయనుంది. 2026లో తమిళనాట అధికారంలోకి వస్తామని బీజేపీ అగ్రనేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా.. జాతీయ విద్యలో త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ మొదలైన విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో తమిళనాడు లోని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా తలపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం.. కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై విస్తృతంగా పోరాటం చేస్తోంది. దీని కోసం ఇటీవల ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాల స్వయం సాధికారత కోసం అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రాల చట్టబద్ధ హక్కులను పరిరక్షించడంతోపాటు కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచడమే ఈ కమిటీ లక్ష్యమని స్టాలిన్ వివరించారు.

# విదేశీ విద్యార్థుల గగ్గోలు

- నెల వ్యవధిలో వెయ్యి వీసాల రద్దు
- నిర్బంధం, డిపోర్టేషన్ ముప్పు
- న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న విద్యార్థులు



అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపుతున్నారు. గడిచిన కొన్ని వారాల్లోనే 1000 మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసినట్లు సమాచారం. దీంతో ట్రంప్ యంత్రాంగం తీరుపై అనేకమంది విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. వీసా రద్దు చేసే క్రమంలో ఫెడరల్ ప్రభుత్వం సరైన రీతిలో వ్యవహరించడం లేదని వాదిస్తున్నారు.

## డిపోర్టేషన్ ముప్పు!

వీసాలను రద్దు చేస్తూ ఫెడరల్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వందలాది విదేశీ విద్యార్థులకు నిర్బంధం, డిపోర్టేషన్ ముప్పు పొంచి ఉంది. హార్వర్డ్, స్టాన్ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్, ఒహాయో స్టేట్ యూనివర్సిటీ సహా కొన్ని చిన్న కాలేజీల విద్యార్థులు ఈ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. మొత్తంగా మార్చి చివరి వారంనుంచి ఇప్పటివరకు 160 కాలేజీల నుంచి సేకరించిన వివరాల ప్రకారం.. కనీసం 1024మంది విద్యార్థుల వీసాలు రద్దుఅయినట్టు అసోసియేటెడ్ ప్రెస్ అంచనా వేసింది. ఇదే సమయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ చర్యలకు వ్యతిరేకంగా కోర్టుల్లో దావాలు వేస్తున్న విద్యార్థులు.. తమ వీసా రద్దు చేయడానికి ప్రభుత్వంవద్ద ఎటువంటి సమర్థనీయ అంశాలు లేవని వాదిస్తున్నారు.

## ఎందుకు రద్దు చేస్తున్నారు?

వీసా రద్దుకు అనేక కారణాలు చూపెడుతున్నప్పటికీ.. చిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన ఘటనలే ఎక్కువగా ఉన్నాయని గుర్తించినట్టు కాలేజీలు పేర్కొంటున్నాయి. మరికొన్ని కేసుల్లో మాత్రం విద్యార్థులను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారనే విషయంపై స్పష్టత లేదు. "ఈ వీసాలను రద్దు చేస్తున్న సందర్భం, విధానం చూస్తుంటే.. దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో విద్యార్థి వీసాలను రద్దు చేసే విధానాన్ని డీహెచ్ఎస్ అవలంబిస్తుందనే ప్రశ్న తలెత్తుతోంది" అని మిషిగాన్ యూనివర్సిటీ తరపున వాదిస్తున్న లాయర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యూ హ్యాంప్‌షైర్‌లోని కాలేజీ విద్యార్థులు వేసిన దావాలోనూ ఇటువంటి అంశాలనే ప్రస్తావించారు. వీటిపై మాత్రం హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని తెలుస్తోంది.

## వీసా రద్దయితే..?

విద్యార్థి వీసా రద్దయితే.. ఇమిగ్రేషన్ అధికారులు నిర్బంధించే ప్రమాదం ఉంది. అందుకే అరెస్టుకు భయపడిన కొందరు విద్యార్థులు చదువులు పూర్తి చేయకుండానే దేశం విడిచి వెళ్తున్నట్లు సమాచారం. ఇలా వీసా రద్దు, అరెస్టు చేయడం వంటి చర్యలు.. విదేశీ విద్యార్థులను అమెరికా చదువులపట్ల నిరుత్సాహానికి గురిచేస్తాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏయే అంశాల ఆధారంగా వీటిని రద్దు చేస్తున్నారనే దానిపై క్లారిటీ లేకపోవడం విద్యార్థుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని చెబుతున్నారు.

మరోవైపు, విద్యార్థుల్లో భరోసా కల్పించేందుకు ప్రయత్నిస్తున్న కొన్ని కాలేజీలు.. వీసాల రద్దుకు సంబంధించి ఫెడరల్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొంటున్నాయి. మరికొన్ని విద్యాసంస్థలు మాత్రం విద్యార్థులకు ప్రయాణాల్లో జాగ్రత్తలపై సూచనలు చేస్తున్నాయి. పాస్పోర్టులు, ఇమిగ్రేషన్ దస్త్రాలను తమవెంట ఉంచుకోవాలని చెబుతున్నాయి.

# ఉక్రెయిన్‌తో చర్చల్లో పురోగతి: రష్యా



ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న శాంతి చర్చల్లో పురోగతి సాధించినట్టు రష్యా వర్గాలు పేర్కొన్నాయి. క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. యుద్ధాన్ని ఆపలేకపోతే.. శాంతి ప్రక్రియనుంచి వైదొలగుతామని అమెరికా హెచ్చరించిన విషయాన్ని విలేకర్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అయితే దానిపై వాషింగ్టన్‌నే ప్రశ్నించాలని సూచించారు. "సంక్షోభ పరిష్కారానికి రష్యా కట్టుబడి ఉంది. అదే సమయంలో మా ప్రయోజనాలు కాపాడుకుంటాం. దీనిని ఇక ముందు కూడా కొనసాగిస్తాం. కొంత పురోగతి సాధించామని నమ్ముతున్నాం. కొన్ని డెవలప్‌మెంట్లు జరిగాయి. కానీ, కొన్ని సంక్లిష్ట అంశాలపై చర్చలు జరగాల్సి ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇంధన మారటోరియం ముగిసి నెల గడిచినా.. అధ్యక్షుడు పుతిన్‌నుంచి దేశ వైఖరిలో మార్పును సూచిస్తూ ఎటువంటి ఆదేశాలు రాలేదన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించడం సాధ్యంకాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తేల్చి చెప్పారు. పశ్చిమాసియాకు ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో కలిసి ఆయన ఐరోపా, ఉక్రెయిన్ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# రష్యాకు చైనా ఆయుధాలు?

**జెలెన్ స్కీ ఆరోపణలను ఖండించిన చైనా**

రష్యాకు చైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రి సమకూరుస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఆరోపణలు చేశారు. వీటిని చైనా తోసిపుచ్చింది. యుద్ధం ముగియాలని తాము బలంగా కోరుకుంటున్నామని, త్వరగా శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఉక్రెయిన్‌పై గత మూడేళ్లుగా యుద్ధం జరుగుతున్న వేళ రష్యాతో చైనా ఆర్థికంగా బలమైన సంబంధాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చైనాపై తీవ్ర ఆరోపణలు చేశారు. మాస్కోకు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చైనా సమకూరుస్తోందని నేరుగా ఆరోపించారు. అదే సమయంలో రష్యా భూభాగంలో ఆయుధాలు కూడా తయారు చేస్తోందన్నారు. ఇలా బీజింగ్‌పై జెలెన్ స్కీ బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. దీనిపై చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పందిస్తూ.. ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చైనా వైఖరి స్పష్టంగా ఉందన్నారు. నిరాధార, రాజకీయ ఉద్దేశాలను వ్యతిరేకిస్తున్నామని, రష్యా దిగుమతి చేసుకుంటున్న ఆయుధాల్లో ఎక్కువగా అమెరికా, పాశ్చాత్య దేశాలవేనని ఉక్రెయిన్ బహిరంగంగా చెప్పిందన్నారు. తాము ఎవరికీ మారణాయుధాలను సరఫరా చేయలేదన్నారు. యుద్ధం ముగియాలని కోరుకుంటున్నామని, కాల్పుల విరమణను ప్రోత్సహించడంతోపాటు శాంతి చర్చలకు సహకారం అందించేందుకు చైనా కట్టుబడి ఉందన్నారు.

## హూతీలకు అమెరికా నౌకల సమాచారం.

# చైనా ఉపగ్రహాల పనేనా!?



చైనా సైన్యం కోసం పనిచేసే ఓ శాటిలైట్ కంపెనీ ఎర్ర సముద్రంలోని అమెరికా యుద్ధ నౌకల సమాచారాన్ని హూతీ రెబల్స్‌కు చేరవేస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ అధికారులు ఓ ఆంగ్ల పత్రికకు వెల్లడించారు. ఈ చర్యలు అమెరికా ప్రయోజనాలపై ప్రత్యక్షంగా దాడి చేయడంతో సమానమని హెచ్చరించారు. చైనాకు చెందిన చాంగ్ గువాంగ్ శాటిలైట్ టెక్నాలజీ అనే ప్రైవేటు సంస్థ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కోసం పనిచేస్తోంది. ఇదే సంస్థ అమెరికా యుద్ధ నౌకలకు సంబంధించిన ఇంటెలిజెన్స్‌ను చిత్రాలతో సహా హూతీలతో పంచుకుంటోందనే ఆరోణలున్నాయి. "ఈ విషయాన్ని మేము ప్రైవేటుగా చాలాసార్లు చైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. హూతీలకు సాయం చేయడంలో ఆ సంస్థ పాత్రను వివరించాం. అయినా.. చైనా మా మాటలను పెడచెవిన పెట్టింది. చైనా ప్రభుత్వం, అక్కడి కంపెనీలు ఏమి చేస్తున్నాయనే దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి కానీ.. ఏమి చెబుతున్నాయన్న దాని ఆధారంగా ఉండకూడదని మా భాగస్వాములకు సూచిస్తున్నాం' అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టమ్మీ బ్రూస్ పేర్కొన్నారు. హూతీ వంటి విదేశీ ఉగ్రసంస్థకు ఎవరైనా సాయం చేస్తే తాము చూస్తూ ఊరుకోమని ఆమె హెచ్చరించారు. చైనా తరచూ తనను తాను శాంతి దూతగా చెప్పుకొంటుందని..కానీ,రష్యా, ఉత్తర కొరియా, ఇరాన్ ప్రభుత్వాలకు ఆర్థిక, సాంకేతిక సాయం అందిస్తుందని ఎద్దేవా చేశారు.

ఈ ఆరోపణలపై వాషింగ్టన్‌లోని చైనా దౌత్య కార్యాలయ ప్రతినిధి లియూ పెంగ్యూ మాట్లాడుతూ.. తమకు ఈ విషయంపై తగిన సమాచారం లేకపోవడంతో ఎటువంటి వ్యాఖ్యలు చేయలేమని పేర్కొన్నారు. ఇక ఆరోపణలు ఎదుర్కొంటున్న చాంగ్ గువాంగ్ శాటిలైట్ టెక్నాలజీ (సీజీఎస్టఎల్) నుంచి కూడా ఎటువంటి స్పందన లేదు. సీజీఎస్టఎల్ గతంలో రష్యాకు చెందిన కిరాయి సైన్యం వాగ్నర్‌కు కూడా ఇంటెలిజెన్స్ అందించినట్టు ఆరోపణలు ఎదుర్కొంది. నాడు అమెరికా ఈ సంస్థపై ఆంక్షలు విధించింది. ఈ కంపెనీని 2014లో ప్రారంభించారు. ప్రస్తుతం సీజీఎస్ ఎల్‌కు చెందిన 100 ఉపగ్రహాలు కక్ష్యలో ఉన్నాయి. వీటి సంఖ్య 2025 చివరి నాటికి 300కు చేర్చే అవకాశం ఉంది. అప్పుడు ప్రపంచంలోని ఏ ప్రదేశాన్ని అయినా ప్రతి పదినిమిషాలకోసారి ఫొటోలు తీసే సామర్థ్యం లభిస్తుంది.

# పోర్టులపై తప్పుడు విధానాలా?

## అమెరికాను హెచ్చరించిన చైనా


తమ దేశాన్ని దెబ్బతీసేలా అమెరికా పావులు కదపడాన్ని చైనా తప్పుపట్టింది. తాజాగా డ్రాగన్‌తో సంబంధాలున్న నౌకలు అగ్రరాజ్య పోర్టులను సందర్శిస్తే భారీగా ఛార్జీలు విధించాలని భావించడం అన్ని వర్గాలకు నష్టదాయకమని ఆ దేశ విదేశాంగ శాఖ పేర్కొంది. "ఆ నిర్ణయంతో ప్రపంచవ్యాప్తంగా షిప్పింగ్ ధరలు గణనీయంగా పెరుగుతాయి. ప్రపంచ ఉత్పత్తి రంగాన్ని, పంపిణీ వ్యవస్థలను మందగించేలా ఇది చేస్తుంది. అమెరికాలోని నౌకా నిర్మాణ పరిశ్రమను బలోపేతం చేయాలన్న వారి వ్యూహం ఫలించదు. బహుళపక్ష నిబంధనలు, వాస్తవాలను అమెరికా గౌరవించాలని కోరుతున్నాను. తప్పుడు విధానాలను అవలంభించడం తక్షణమే ఆపేయాలి. మా దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకునేందుకు చట్టబద్ధంగా అవసరమైన చర్యలను తీసుకుంటాం" అని చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు.

బీజింగ్‌తో సంబంధాలున్న నౌకలు తమ పోర్టులను సందర్శిస్తే భారీగా లెవీ వసూలుచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ట్రంప్ కార్యవర్గం తెలిపింది. బ్లూమ్బర్గ్ కథనం ప్రకారం.. చైనాలో తయారైన, ఆ దేశానికి చెందిన నౌకలు అమెరికా రేవు వద్దకు వస్తే.. వాటిల్లో ఉన్న మొత్తం సరుకు ఛార్జీలు వసూలు చేస్తామన్నారు. చైనాలో నౌకా నిర్మాణ రంగంతో అమెరికా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతోందా..? అనే అంశంపై గతంలో బైడెన్ కార్యవర్గం దర్యాప్తునకు ఆదేశించింది. దాని ఆధారంగా తాజా ప్రతిపాదనలను ట్రంప్ సర్కారు తెరపైకి తెచ్చింది. "అమెరికా ఆర్థిక వ్యవస్థ భద్రతకు, స్వేచ్ఛా వాణిజ్యానికి నౌకలు, నౌకాయానం అత్యంత కీలకమైనవి. ఈ రంగంలో చైనా ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ట్రంప్ కార్యవర్గం చర్యలు ప్రారంభించింది. అమెరికా పంపిణీ వ్యవస్థకు ఉన్న ముప్పులను గుర్తించి పరిష్కారాలు చూపుతుంది. దేశీయంగా నౌకా నిర్మాణ రంగానికి డిమాండ్ పెంచుతుంది" అని అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ జెమిసన్ గ్రీర్ పేర్కొన్నారు.

చైతన్య రథం సినిమా

శనివారం 19 ఏప్రిల్ 2025






# వెపన్స్‌తో ప్రమోషన్స్

నాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "హిట్ 3". నాని సరసన శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటించిన చిత్రాన్ని దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించగా రీసెంట్ ట్రైలర్‌తో మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి. ఇక నాని సినిమాలు అంటే ప్రమోషన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో అందరికీ తెలిసిందే. తన సినిమాలలానే ప్రమోషన్స్ కూడా నాని వినూత్నంగానే ట్రై చేస్తూ ఉంటాడు. ఇపుడు ఇదే వినూత్నత హిట్ 3 ప్రమోషన్స్‌లో కనిపిస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో హిట్ 3 ఇంటర్వ్యూల తాలూకా సెటప్ వైరల్‌గా మారింది. సినిమా థీమ్‌కి తగ్గట్టుగా ఆయుధాలు, రక్తం ఇలా డిఫరెంట్‌గా మొత్తం సెట్ చేసి ప్లాన్ చేస్తున్నారు. ఇలా మొత్తానికి మాత్రం హిట్ 3 ప్రమోషన్స్ కూడా హిట్టేనని చెప్పవచ్చు. ఇక ఈ అవైటెడ్ చిత్రం మే 1న రానుంది.

## 'గర్వంగా ఉంది నాన్నా'




'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాలోని ఓ సీక్వెన్స్ తన కుమారుడికి బాగా నచ్చిందని, ఇప్పటి వరకూ అలాంటి ఎపిసోడ్‌ను ఇండియన్ సినిమాలో చూడలేదని చెప్పాడని కల్యాణ్ పేర్కొన్నారు. ఆ విషయంలో గర్వంగా ఉంది నాన్నా అని అన్నాడని తెలిపారు. ఆ మూవీ సక్సెస్ ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. "మేం అనుకున్నట్టే ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. శ్రీకాంత్ పోషించిన పాత్ర ట్విస్ట్ అదిరిందని చాలామంది చెప్పారు. తల్లిదండ్రుల విషయంలో మనమెంత బాధ్యతగా ఉంటున్నామని గుర్తుచేసేదే ఈ సినిమా" అని పేర్కొన్నారు. కల్యాణ్ హీరోగా నూతన దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలైన సంగతి తెలిసిందే. తల్లీకొడుకులుగా విజయశాంతి– కల్యాణ్ నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# బాలయ్య ప్రాజెక్టు మలినేనితో...



ప్రస్తుతం నందమూరి బాలయ్య వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో దూసుకెళ్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు దర్శకుడు బోయపాటి శ్రీనుతో అఖండ 2లో బిజీగా ఉన్నారు. అయితే సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తవుతుండగా ఈ చిత్రం తర్వాత బాలయ్య ఎవరితో వర్క్ చేయనున్నారు అనేది ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. తనకి వీర సింహా రెడ్డి లాంటి హిట్ ఇచ్చిన దర్శకుడు గోపీచంద్ మలినేనితో బాలయ్య తన తదుపరి చిత్రాన్ని చేస్తున్నట్టుగా గోపీచంద్ రివీల్ చేశారు. బాలీవుడ్ హంగామాతో మాట్లాడిన గోపీచంద్ ప్రస్తుతం జాట్ సక్సెస్‌తో నెక్స్ట్‌సినిమాని వెంటనే బాలయ్యతో చేస్తున్నట్టుగా తాను తెలి పాడు. అలాగే ఈ సినిమాని బాలయ్య పుట్టినరోజు కానుకగా జూన్ 10న అనౌన్స్ చేస్తున్నట్టుగా తెలిపారు. సో బాలయ్య నెక్స్ట్ ప్రాజెక్టు మరోసారి హిట్ దర్శకుడు వర్క్ చేయనున్నాడని చెప్పాలి.

## వాళ్లు ఆదరిస్తున్నారు..


# మనం వాళ్లదగ్గరకు వెళ్లాలి

దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులు ఆదరిస్తున్నారని, నటీనటులు అందరూ తమ చిత్రాల కోసం హిందీలోనూ ప్రచారం చేయడం గౌరవంగా భావించాలని కథానాయకుడు మంచు విష్ణు అభిప్రాయపడ్డారు. ఆయన కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. "ఉత్తరాది నుంచి వచ్చే వసూళ్లను మనం గౌరవించాలి. ముఖ్యంగా హిందీ ప్రేక్షకులు మన సినిమాలపై ఎంతో ప్రేమ కనబరుస్తున్నారు. ఆ విషయాన్ని మనం తప్పకుండా గుర్తించాలి. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలి. అది వాళ్లకు మనం ఇచ్చే గౌరవం" అని అన్నారు.



హిందీతో పాటు ఇతర భాషల నటీనటులతో కలిసి సినిమా చేయడంపైనా మంచు విష్ణు మాట్లాడారు. "వాళ్లంతా గొప్ప నటులు. వాళ్లకున్న భారీ అభిమానగణం, ఛరిష్మా, స్టార్ పవర్ మా సినిమాకు అవసరమైంది. అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు" అన్నారు.

## బ్లో అప్



సంయుక్త

# టాప్ ప్రమోషన్స్‌లో థగ్ లైఫ్




మన ఇండియన్ సినిమా దగ్గర ఉన్నటువంటి కొన్ని ఎవర్ గ్రీన్ కాంబినేషన్‌లలో లెజెండరీ దర్శకులు మణిరత్నం అలాగే కమల్ హాసన్ కాంబినేషన్ కూడా ఒకటి. మరి సినిమా ఉన్నన్నినాళ్ళు నిలిచిపోయే నాయకుడులాంటి సినిమా తర్వాత మళ్లీ ఎన్నో ఏళ్ళకి చేస్తున్న సినిమానే "థగ్ లైఫ్". తమిళ్‌నుంచి ఒక సాలిడ్ మల్టీస్టారర్‌గా కూడా వస్తున్న చిత్రంనుంచి మేకర్స్ ఒకో అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఇలా జూన్ రిలీజ్‌కి ఈ చిత్రాన్ని సిద్ధం చేస్తుండగా ఈ సినిమా ప్రమోషన్స్ పరంగా మాత్రం ఒకింత సీరియస్‌గానే ఉన్నారని చెప్పవచ్చు. ఫస్ట్ సింగిల్ ఛాన్స్‌కి కూడా తమిళనాట ఒక ఈవెంట్ పెట్టి అందులోని ప్రెస్‌మీట్ కూడా పెట్టి లాంచ్ చేస్తుండడం అనేది వారు ఈ సినిమాని ఏ రేంజ్‌లో ప్రమోట్ చేసేందుకు సిద్ధం అవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎలాగో ఆడియో లాంచ్ కూడా ఉంది కానీ ఫస్ట్ సింగిల్ రిలీజ్‌కే ఇంత హడావుడిగా ప్లాన్ చేస్తుండడం అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. మరి ఈ ఎవర్ గ్రీన్ కాంబినేషన్ నుంచి ఎలాంటి సినిమా వస్తుందో వేచి చూడాలి.

# సారీ, ఆ సీన్ తీసేశాం

'జాట్'లోని మతపరమైన అంశానికి సంబంధించిన ఓ సన్నివేశంపై వచ్చిన విమర్శలపై చిత్ర బృందం స్పందించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. "జాట్ చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఏ మతాన్నీ కించపరచడం మా ఉద్దేశం కాదు" అని వివరణ ఇచ్చింది.



# అతనొక డ్రగ్ ఎడిక్ట్

'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంలో సుభాష్‌గా నటించి ప్రేక్షకులఆదరణ సొంతంచేసుకున్నాడు యువనటుడు శ్రీనాథ్ భాసి. అక్కడ వరుస సినిమాలు చేస్తోన్న అతడిపై తాజాగా నిర్మాత హసీబ్ మలబార్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ నటుడి ప్రవర్తన వల్ల తాను ఎంతో విసిగిపోయానన్నారు. మాదక ద్రవ్యాలు తీసుకోకుండా అతడు షూట్‌లో పాల్గొనలేడని ఆరోపించారు. తమ సినిమా చిత్రీకరణ సమయంలో గంజాయి కావాలని అతడు డిమాండ్ చేశాడని పేర్కొన్నారు."శ్రీనాథ్ భాసి హీరోగా 'నముక్కు కోడతియిల్ కానమ్' నిర్మించాం. చిత్రీకరణ సమయంలో అతడి ప్రవర్తనతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. అతడి కోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేశాం.ఓ రోజు తెల్లవారుజామున 3 గంటలకు హీరో సిబ్బంది నుంచి నాకు ఫోన్ వచ్చింది. గంజాయి కావాలని హీరో అడుగుతున్నాడని చెప్పారు. గంజాయి తీసుకోకపోతే అతడు షూట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపించడం లేదన్నారు. నాకు ఏంచేయాలో అర్థంకాలేదు.. తర్వాత అతడి గురించి నాకు ఎన్నో విషయాలు తెలిశాయి. సెట్‌లోకి గంజాయి తెచ్చుకునేవాడని,కారవాన్ దానిని దాచిపెట్టి వీలున్నప్పుడల్లా వెళ్లి తీసుకునేవాడని ఇతర సిబ్బంది చెప్పారు. అంతేకాకుండా ఆ వాహనంలోకి ఇతరులను అనుమతించేవాడు కాదు. ఆ సమస్యల నుంచి ఎలా బయటపడాలో కూడా అర్థం కాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయాలనుకున్నా. అలా చేస్తే మా సినిమా మధ్యలోనే ఆగిపోతుందని భయపడ్డా. ఈ విషయం గురించి ఎక్కడా చెప్పలేదు" అని హసీబ్ తెలిపారు. శ్రీనాథ్ ప్రవర్తన గురించి తెలియక తనలా చాలామంది నిర్మాతలు. మోసపోతున్నారని అన్నారు. శ్రీనాథ్ భాసిపై ఇలాంటి ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. గతేడాది ఓంప్రకాశ్ అనే గ్యాంగర్‌కు సంబంధించిన డ్రగ్స్ కేసులో అతడి పేరు వినిపించింది. 2023లో పలువురు నిర్మాతలు ఆరోపణలు చేయగా..సినీరంగానికి చెందిన పలు అసోసియేషన్స్ అతడితో సంబంధాలు తెంచుకున్నాయి. గతంలో ఓ యాంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.